
E KABURU - Digital News Paper
E-PAPER

# ఈ-కబురు

@ekaburu.com
ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం

హైదరాబాద్ (తేదీ) 23-03-2026 (వారం) సోమవారం సంపుటి: 02 || సంచిక:80 || పేజీలు–6
www.ekaburu.com



## భవన నిర్మాణ నిబంధనల్లో మార్పులు

- టీడీఆర్ వినియోగంలో సవరణలు
- ఇక 21 మీటర్ల నుంచి హైరైజ్
- టీడీఆర్ వినియోగంపై 20 అంతస్తుల వరకు వెసులుబాటు

02



### ప్రభుత్వాధినేతగా

# మోదీ రికార్డు

- 8,931 రోజులు! పదవీకాలం పూర్తి
- చామ్లింగ్ రికార్డుని అధిగామించిన ప్రదాని
- చరిత్ర సృష్టించిన మోదీ
- కేంద్ర మంత్రుల ప్రశంసలు

ఈకబురు, న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చరిత్ర సృష్టించారు. సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఆదివారం మరో అరుదైన మైలురాయికి చేరుకున్నారు. స్వతంత్ర భారతదేశంలో అత్యధిక కాలం ప్రభుత్వాధినేతగా కొనసాగిన నాయకుడిగా రికార్డుకెక్కారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా, దేశ ప్రధానమంత్రిగా నిరాటంకంగా 8,931 రోజులపాటు పదవిలో కొనసాగారు. ఈ విషయంలో సిక్కిం మాజీ ముఖ్యమంత్రి పవన్‌కుమార్ చామ్లింగ్ పేరిట ఉన్న రికార్డును మోదీ తిరగరాశారు. చామ్లింగ్ సీఎంగా 8,930 రోజుల పాటు పదవిలో కొనసాగారు. ఆదివారంతో మోదీ 8,931 రోజుల పదవీ కాలాన్ని పూర్తిచేసుకున్నారు.

**కేంద్ర మంత్రుల అభినందనలు**

ప్రభుత్వాధినేతగా 8,931 రోజుల పదవీ కాలాన్ని పూర్తిచేసుకున్న కేంద్ర మంత్రులు తదితరులు అభినందనలు తెలియజేశారు. ''ప్రధాని గత 24 ఏళ్లకు పైగా ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా దేశం కోసం, ప్రజల కోసం పని చేస్తున్నారు. ఇది ఆయన అంకితభావానికి నిదర్శనం. 'మోదీ యుగం' దేశ రూపురేఖలనే మార్చివేసింది. ఈ 8,931 రోజుల ప్రస్థానం దేశం పట్ల ఆయన నిబద్ధత, ప్రతి పౌరుడి పట్ల ఆయన చూపే అసమాన సేవానిరతికి ప్రతీక'' అని హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. మంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, జేపీ నడ్డా, పీయూష్ గోయల్, అశ్వినీ వైష్ణవ్, కిరణ్ రిజిజు, బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబీన్ తదితరులు కూడా మోదీపై ప్రశంసల వర్షం కురిపించారు.

మిగతా 3లో

# రైతే రాజు కావాలి

- సిద్దిపేట జిల్లా నర్మెట సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- ఆర్థిక ఇబ్బందులున్నా సంక్షేమంలో వెనుకంజ వేయం
- ప్రతి రైతు కారు కొనుక్కునేలా ఆదాయం పెరగాలి
- పంట మార్పిడితోనే వ్యవసాయం లాభసాటిగా మారుతుంది
- బంగారు తెలంగాణ అంటే ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందడమే



ఈకబురు, సిద్దిపేట: ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం సుభిక్షంగా ఉండదని తాను బలంగా నమ్ముతానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. రాష్ట్రాన్ని ఆర్థిక సమస్యలు ఇబ్బంది పెడుతున్నా రైతుల విషయంలో వెనుకంజ వేయకుండా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ రైతును రాజు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. రైతుభరోసా కింద 1.50 కోట్ల ఎకరాలకు సాయం అందించేందుకు రూ.9 వేల కోట్లను ప్రభుత్వం సమకూర్చిందని తెలిపారు. తొలి విడత పెట్టుబడి సాయం కింద సీఎం నిధులు విడుదల చేశారు.

**ఆదివారం సెలవు కావడంతో సోమవారం** అన్నదాతల ఖాతాల్లో జమవుతాయని చెప్పారు. ఆదివారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెటలో పామాయిల్ ఫ్యాక్టరీని ఆయన ప్రారంభించారు. ఫ్యాక్టరీని రైతులకు అంకితమిచ్చారు. అలాగే రూ 475.72 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. రైతు మహోత్సవాలలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు.

**పంట మార్పిడిని ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది..**

'రాష్ట్రంలో 2.58 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి చేసి తెలంగాణ దేశంలోనే నంబర్ వన్‌గా నిలిచింది. అయితే రైతుల ఆదాయం పెరగాలంటే వరి పండించడం ఒక్కటే పరిష్కారం కాదు. ప్రతి రైతు కారు కొనుక్కునేలా ఆదాయం పెరగాలి. బంగారు తెలంగాణ అంటే ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందడమే. రాష్ట్రంలో పంటల విధానంలో మరిన్ని మార్పులు రావాలి. పంట మార్పిడితోనే వ్యవసాయం లాభసాటిగా మారుతుంది. అందుకు అనుగుణంగా రైతులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది. తృణధాన్యాలు (మిల్లెట్స్), ఆకు కూరలు, పామాయిల్ సాగుపై రైతులు దృష్టి పెట్టాలి. రైతులకు మంచి ధర వచ్చేలా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడతాం.

మిగతా 2లో



6

## మొత్తం మనోళ్లే.. ..తొలిసారి ఐపీఎల్‌లో అందరూ భారత కెప్టెన్లే

పేరుకు ఇండియన్ ప్రీమియర్ లీగ్ అంటాం కానీ.. అందులో విదేశీ ఆటగాళ్ల పాత్ర ఎంత కీలకమో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. తుది జట్టులో ఉండేది నలుగురే అయినా.. విదేశీ క్రికెటర్ల ప్రభావం ఎక్కువే. కెప్టెన్లుగా పలు జట్లను వాళ్లు నడిపించారు కూడా.



2

## బొగ్గు వాయువీకరణతో ఇంధన భద్రత

ఈ-కబురు, దిల్లీ: భారతదేశ ఇంధన భద్రతను బలోపేతం చేయడంలో బొగ్గు వాయువీకరణ (గ్యాసిఫికేషన్) కీలకం కానుందని కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన ఆదివారం దిల్లీలోని యశోభూమిలో జరిగిన భారత్ ఎలక్ట్రిసిటీ సమిట్ 2026లో కీలకోపన్యాసం చేశారు.

### ఉద్రిక్తతల వేళ..

## ప్రధాని మోదీ కీలక భేటీ

ఈ-కబురు, పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న వేళ ప్రధాని మోదీ (PM Modi) పలువురు సీనియర్ మంత్రులతో కీలక భేటీ నిర్వహించారు. దేశంలో ముడిచమురు, గ్యాస్,



03

### అవగాహనలేమితో

## తెలంగాణ పరువు తీస్తున్నాడు



**సీఎం రేవంత్ వ్యాఖ్యలపై హరీశ్ మండిపాటు**

**ఈ-కబురు, హైదరాబాద్:** పటాన్‌చెరులో 1972 నుంచి ప్రపంచ స్థాయిలో పనిచేస్తున్న అంతర్జాతీయ సంస్థ ఇక్రిశాట్‌ను అమెరికా సంస్థ లేదా అమెరికా రీసెర్చ్ సెంటర్ అని పిలవడం సీఎం రేవంత్‌రెడ్డి అవగాహన రాహిత్యానికి పరాకాష్ట అని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. సిద్దిపేట జిల్లా పర్యటనలో రేవంత్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఆదివారం హరీశ్‌రావు ఒక ప్రకటన విడుదల చేశారు.

మిగతా 2లో

## సొంత శకాన్ని సృష్టించుకున్నారు: షా

ఈ-కబురు, దిల్లీ: ప్రధాని మోదీ శకంతో అభివృద్ధి రంగంలో దేశం సరికొత్త ఘనతలు సాధిస్తూ సమూలంగా పరివర్తన చెందుతోందని కేంద్ర మంత్రులు అమిత్ షా, జె.పి.నడ్డా, పీయూష్ గోయల్, అశ్వినీ వైష్ణవ్, భాజపా జాతీయాధ్యక్షుడు నితిన్



03

### ఇజ్రాయెల్ అణు కేంద్రమే లక్ష్యంగా...

# క్షిపణుల వర్షం

- అరాద్, డిమోనా నగరాలపై ఇరాన్ దాడులు
- నతాంజ్ అణు కేంద్రంపై దాడికి ప్రతీకారం
- అడ్డుకోవడంలో విఫలమైన ఇజ్రాయెల్ ఎయిర్ డిఫెన్స్
- 180 మందికి గాయాలు, పలువురి పరిస్థితి విషమం
- గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలపైనా ఇరాన్ దాడులు
- ఉత్తర ఇజ్రాయెల్‌పై హెజ్బొల్లా తీవ్ర దాడులు, ఒకరి మృతి

ఈ-కబురు, దుబాయ్/టెహ్రాన్/జెరూసలేం: పశ్చిమాసియా యుద్ధ జ్వాలలు నానాటికీ విస్తరిస్తున్నాయి. దాడులు, ప్రతిదాడులతో ఇరాన్, ఇజ్రాయెల్, గల్ఫ్ దేశాలు దద్దరిల్లిపోతున్నాయి. యుద్ధం ఆదివారం 23వ రోజుకు చేరుకుంది.



03



### ఆర్థికాభివృద్ధిలో

## ఆర్యవైశ్యులు

- ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచారు: సీఎం రేవంత్ రెడ్డి

02



# మాది ప్రజా బడ్జెట్

## ప్రతి గడపకూ 'ప్రభుత్వ'భరోసా

**కులమతాల తేడా లేకుండా అందరికీ ఇందిరమ్మ జీవిత బీమా... ఈ ఏడాది ప్రతి నియోజకవర్గానికీ వెయ్యి ఇళ్లు**

ఈకబురు, ఖమ్మం : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్‌లో పొందుపరిచినవి కేవలం అంకెలు కావని.. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే ఒక నమ్మకమని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. తమది పీపుల్స్ బడ్జెట్ అని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 'తెలంగాణలో పుట్టడం మా అదృష్టం'అని ప్రతి పౌరుడూ గర్వపడేలా తమ ప్రభుత్వం భరోసా కల్పిస్తోందన్నారు.

మిగతా 2లో



## 25న రాజీనామా చేస్తున్నా..

- అవమానాలు భరించలేకే ఈ నిర్ణయం తీసుకున్నా....
- పార్టీని వీడటానికి సీఎం రేవంత్‌రెడ్డి కూడా ఒక కారణం
- మాజీమంత్రి జీవన్‌రెడ్డి

02


### అప్పుడు ఐటీ...

# ఇప్పుడు క్వాంటం

- నాలెడ్జి ఎకానమీని ఊహించే ఐటీకి ప్రోత్సాహం
- ప్రాజెక్టుల నిర్వహణలో పీపీపీలది సక్సెస్ ఫార్ములా
- యువ పారిశ్రామికవేత్తలకు ఏపీ స్వాగతం
- ఈఓ సౌత్ ఏషియా లెర్నింగ్ సమ్మిట్- 2026లో సీఎం చంద్రబాబు నాయుడు

**ఈ-కబురు, హైదరాబాద్, మార్చి 22:-**

మూడు దశాబ్దాల క్రితం చేసిన విజన్ ఇప్పుడు ప్రతిఫలాలను ఇస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. గతంలో అమలు చేసిన ఐటీ, టెక్నాలజీ, విద్యుత్ సంస్కరణలు ఇప్పుడు ప్రయోజనాలను దక్కేందుకు కారణమవుతున్నట్టు ఆయన స్పష్టం చేశారు.



03

## కేబినెట్ మంత్రులకు కొత్త టెన్షన్?

**ఈ-కబురు, హైదరాబాద్ ;**

రాష్ట్ర మంత్రులకు కొత్త టెన్షన్ పట్టుకున్నట్టు తెలుస్తు న్నది. ప్రస్తుతం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కొనసాగుతుండగా.. ఈనెల చివరలో సెషన్స్ ముగుస్తాయి. అనంతరం మంత్రి వర్గ విస్తరణ లేదా ప్రక్షాళన? ఉంటుందని రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతున్నది.



03

# ఆర్థికాభివృద్ధిలో ఆర్యవైశ్యులు




ఈకబురు, హైదరాబాద్: ఆర్యవైశ్యులు ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో వారు కీలక పాత్ర పోషించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణ ఆర్థిక అభివృద్ధిలోనూ ఆర్యవైశ్యుల భాగస్వామ్యం కీలకమైందన్నారు. ఇటీవల ఆర్య వైశ్యులకు 6 మున్సిపల్ చైర్మన్ పదవులతోపాటు ఒక మేయర్ పదవి ఇచ్చి రాజకీయంగా ప్రాధాన్యత కల్పించామని పేర్కొన్నారు. ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ ట్రస్టు సౌజన్యంతో తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఎల్‌బీ స్టేడియం వేదికగా శ్రీ వాసవీ మహాశక్తి మహోత్సవాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 'అవకాశాలు వచ్చినా రాకున్నా.. ఆర్యవైశ్యులు క్రమశిక్షణతో ఉంటారు. నాకు ఇష్టమైన నాయకుడు మాజీ ముఖ్యమంత్రి రోశయ్య.. ఆయనతో వాదించడం, ప్రశ్నించడం గౌరవంగా ఉండేది. ఆర్యవైశ్యులు వారి హక్కులను కూడా శాంతియుత పద్ధతిలోనే తెలిపే ప్రయత్నం చేస్తారు. ఊరిలో ఒక్క ఆర్యవైశ్యుడున్నా.. ఊరంతా ఆయన చేతిలోనే ఉంటుంది. వ్యవసాయ కూలీలకు, రైతులకు, నమ్మకంతో అప్పులు ఇచ్చి తిరిగి తీసుకుంటారు' అని చెప్పారు. ఈ సందర్భంగా వాసవీ మాత జయంతిని అధికారికంగా నిర్వహించాలని ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత సీఎంను కోరగా.. శాసన సభ సమావేశాలు ముగిసేలోపు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సంబంధిత అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఏపీ మంత్రి టీజీ భరత్, ఎమ్మెల్యే సూర్య నారాయణ, ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా, మాజీ ఎమ్మెల్యే గణేశ్ గుప్తా, వివిధ రాష్ట్రాలకు చెందిన 16 మంది పీఠాధిపతులు, ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

**సామూహిక పారాయణం.. గిన్నిస్ రికార్డు**

ఎల్‌బీ స్టేడియం వేదికగా నిర్వహించిన శ్రీ వాసవి మహాశక్తి మహోత్సవంలో భాగంగా గిన్నిస్ బుక్ రికార్డు కోసం అద్భుత కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రముఖ కవి చింత శ్రీనివాస్ రచించి, స్వరకర్త శ్రీ జోశ్యభట్ల స్వరపరిచిన 102 చరణాల వాసవీ పారాయణాన్ని గాయని కల్పన పాడగా.. 21 వేల మంది (ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో కలిపి 30 వేల మంది) వైశ్యులు సామూహికంగా పారాయణం చేశారు. ఇది ప్రపంచ రికార్డు సాధించింది. ఈ సందర్భంగా గిన్నిస్ బుక్ ప్రతినిధులు సర్టిఫికెట్ ప్రదానం చేశారు. కాగా, 28 అడుగుల భారీ అమ్మవారి విగ్రహం వద్ద 16 మంది పీఠాధిపతులు ప్రత్యేక పూజలను నిర్వహించారు.

# రైతే రాజు కావాలి



10 లక్షల ఎకరాల్లో పామాయిల్ పండించినా కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. సిద్దిపేటలో నిర్మించిన ఫ్యాక్టరీ కొడంగల్‌లోనూ నిర్మించాలని మంత్రి తుమ్మలకు విజ్ఞప్తి చేస్తున్నా. నాకు వ్యవసాయం చేయడం తెలుసు. చీడపీడలకు ఏ మందు వేయాలో కూడా తెలుసు..' అని సీఎం చెప్పారు.

**అంకాపూర్ రైతులను ఆదర్శంగా తీసుకోవాలి**

'నిజామాబాద్ జిల్లాలోని అంకాపూర్ రైతులను ఆదర్శంగా తీసుకుని 12,728 గ్రామాల్లోని రైతులంతా ముందుకెళ్లాలి. ప్రభుత్వం కూడా పంటలను ఎగుమతి చేసే దిశగా కృషి చేస్తోంది. రైతుల కోసం ఇప్పటివరకు రూ.1.40 లక్షల కోట్లు ఖర్చు చేశాం. గతంలో 114 నెలల్లో కేసీఆర్ సగటున ఒక్కో నెలకు రూ2,535 కోట్లు ఖర్చు చేస్తే 28 నెలల కాలంలో ప్రజా ప్రభుత్వం సగటున నెలకు రూ 5,,500 కోట్లను రైతుల సంక్షేమం కోసం ఖర్చు చేసింది. తాజాగా రైతు భరోసా తొలి విడత విడుదల చేశాం. 20 రోజుల తర్వాత రెండో విడతలో రూ.2,650 కోట్లు, మూడో విడతలో రూ.2,760 కోట్లు విడుదల చేస్తాం.

యూరియా కొరత వచ్చేలా ఉంది..

పశ్చిమాసియాలో యుద్ధం వల్ల రాబోయే రోజుల్లో మనకు యూరియా కొరత వచ్చేలా ఉంది. రామగుండం ఫ్యాక్టరీ యూరియా అంతా మనకే దక్కేలా, ప్రధాని మోదీని కలిసి మన రాష్ట్రానికి ఎక్కువ యూరియా తెచ్చుకునేందుకు బీజేపీ ఎంపీలు సహకరించాలి.

**సిద్దిపేటలో కాంగ్రెస్ గెలిస్తే మంత్రి పదవి**

వచ్చే ఎన్నికల్లో సిద్దిపేటలోనూ కాంగ్రెస్ గెలవాలి. ఇక్కడి నుంచి గెలిచిన వ్యక్తికి మంత్రి పదవి ఇస్తాం. 1984 నుంచి 2029 వరకు ఒకే కుటుంబానికి చెందిన వారినే ఎమ్మెల్యేను చేశారు. మార్చి చూడండి మంచి జరుగుతుంది. పార్టీ అభ్యర్థిని గెలిపించే బాధ్యత మంత్రులు దామోదర రాజనర్సింహ, వివేక్‌లకు అప్పగిస్తున్నా..' అని ముఖ్యమంత్రి చెప్పారు.

ప్రత్యర్థి పార్టీ నియోజకవర్గమనే వివక్ష ఉండదు..

'ప్రజలకు ఇచ్చే నిధుల విషయంలో వివక్ష చూపను. ప్రత్యర్థి పార్టీ నేతల గురించి ఆలోచిస్తే ప్రజలకు అన్యాయం జరుగుతుంది. గత పాలకులు ఈ విధంగా విపక్ష నేతల నియోజకవర్గాల పట్ల వివక్ష చూపించారు. కానీ నేను నేతలతో వ్యతిరేకిస్తాను గానీ, ప్రజల పట్ల వివక్ష చూపను. సిద్దిపేటకు కూడా నిధులు భారీగా ఇచ్చా. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుతో రాజకీయాంగా భిన్నాభిప్రాయాలు ఉండొచ్చు కానీ ఆ నియోజకవర్గాల ప్రజల అభివృద్ధి కోసం కూడా పని చేస్తాం. వివక్ష చూపే వ్యక్తినయితే.. ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీని కొడంగల్‌కే తీసుకెళ్లేవాడిని. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపీ రఘునందన్ కూడా పాల్గొని తన నియోజక వర్గం పరిధిలో ఉన్న సమస్యలను నా దృష్టికి తెచ్చారు..' అని రేవంత్ చెప్పారు. 'ప్రైవేట్ పాఠశాలల మోజులకు పోకండి.. ఆర్థికంగా నష్టపోకండి.. ప్రైవేట్ పాఠశాల కంటే నాణ్యమైన విద్యను ప్రభుత్వ పాఠశాలల ద్వారా అందిస్తున్నాం. అందుకే ఆ శాఖ నాదగ్గరే ఉంచుకున్నా..' అని ఈ సందర్భంగా సీఎం చెప్పారు.

రైతుల కళ్లల్లో ఆనందమే లక్ష్యం: మంత్రి తుమ్మల

సిద్దిపేటజోన్/నంగునూరు(సిద్దిపేట): రైతు సంక్షేమ పథకాలను అమలు చేసి వారి కళ్లల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. రానున్న మూడేళ్లలో దేశంలోనే అత్యధికంగా ఆయిల్‌పామ్ సాగు చేసే రాష్ట్రంగా తెలంగాణను మార్చేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 10 లక్షల ఎకరాల్లో సాగు చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నట్లు తెలిపారు. సిద్దిపేట అభివృద్ధిపై ముఖ్యమంత్రి ప్రత్యేక ఆదేశాలు ఇచ్చారని, అవసరమైతే ప్రత్యేకంగా నిధుల మంజూరుకు సీఎం సిద్ధంగా ఉన్నట్లు మంత్రి వివేక్ తెలిపారు. ప్రకృతి పరంగా రైతుకు ఎలాంటి ఇబ్బందులు కలిగించని ఆయిల్‌పామ్ సాగుతో బోలెడు ఆదాయం పొందవచ్చని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు పంట మార్పిడిపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందనిమంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో పారదర్శకంగా ఉందని, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ పథకం అమలు చేస్తున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇచ్చిన ప్రతి హామీనీ కచ్చితంగా అమలు చేసే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి రైతు పక్షపాతిగా దూరదృష్టితో పని చేస్తున్నారన్నారు.

# 25న రాజీనామా చేస్తున్నా..



ఈకబురు, జగిత్యాల టౌన్: పార్టీలో 20 నెలలుగా చోటు చేసుకుంటున్న పరిణామాలపై తీవ్ర అసంతృప్తితో ఉన్న తాను అవమానాలు భరించలేకే కాంగ్రెస్‌ను వీడాలని నిర్ణయం తీసుకున్నానని, ఈ నెల 25న పార్టీకి రాజీనామా చేస్తానని మాజీమంత్రి జీవన్‌రెడ్డి తెలిపారు. ఆదివారం జగిత్యాలలోని తన నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇంతకాలం తనతో కలిసి నడిచిన నాయకులు, అనుచరులతో కలిసి చర్చించిన తర్వాత భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని చెప్పారు.

దశాబ్దాల పోరాట ఫలితాన్ని ఎవరో కాజేస్తుంటే చూస్తూ ఊరుకోలేకపోతున్నానని సీనియర్ నేత భావోద్వేగానికి గురయ్యారు. సంయమనం పాటించాలని మంత్రులు శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ కోరారని, అయితే సంయమనంతో ఎలాంటి ఉపయోగమూ లేదని భావించి రాజీనామాకు సిద్ధపడ్డానని తెలిపారు. తాను పార్టీకి రాజీనామా చేయడానికి సీఎం రేవంత్‌రెడ్డి కూడా ఒక కారణమన్నారు.

**నాకు మంత్రి అయ్యే అర్హత లేదా?**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేతగా భట్టి విక్రమార్క ఎంత పోరాటం చేశారో.. మండలి ఏకైక సభ్యుడిగా తానూ అంతేస్థాయిలో పోరాటం చేశానని జీవన్‌రెడ్డి చెప్పారు. వారిద్దరు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పదవి పొందినప్పుడు తనకు మంత్రి పదవి ఆశించే హక్కు లేదా..? అని ప్రశ్నించారు. పార్టీ కోసం ఒంటరి పోరాటం చేసిన తనకు మంత్రి అయ్యే అర్హత లేదా..? అని అడిగారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకొచ్చే నాటికి మండలి సభ్యుడిగా తనకు 20 నెలల కాలం మిగిలి ఉందని గుర్తు చేశారు.

**నేను ఒక్కసారి చెబితే..!**

జీవన్‌రెడ్డి, రజినీకాంత్‌తో పోస్టర్ సీనియర్ నేత, మాజీమంత్రి జీవన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన కొద్దిసేపటికే జగిత్యాలలోని ఆయన నివాసం వద్ద వెలసిన ఒక పోస్టర్ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమయ్యింది. అందులో ఒకవైపు జీవన్‌రెడ్డి ఉంటే మరోవైపు ప్రముఖ నటుడు రజినీకాంత్ ఉండటం అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది.

కాగా పోస్టర్ మధ్యలో 'నేను ఒక్కసారి చెబితే వంద సార్లు చెప్పినట్లే..' అన్న రజినీకాంత్ ఫేమస్ డైలాగ్ ఆంగ్లంలో ఉండటం, దాని కింద 'తెలంగాణ పొలిటికల్ సూపర్‌స్టార్ జీవన్‌రెడ్డి' అని ఉండటం హాట్‌టాపిక్‌గా మారింది. జీవన్‌రెడ్డి ఒకసారి రాజీనామా నిర్ణయం తీసుకున్నాడంటే వెనక్కి తగ్గే వ్యక్తి కాదనే అర్థం వచ్చేలా ఈ పోస్టర్ ఏర్పాటు చేశారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# మాది ప్రజా బడ్జెట్



కులమతాలు, ప్రాంతాల భేదం లేకుండా రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు ఇందిరమ్మ జీవిత బీమా పథకం వర్తింపజేస్తామని తెలిపారు. అనుకోని ప్రమాదం జరిగితే ఆ కుటుంబం రోడ్డున పడకూడదనే ఉద్దేశంతో ఈ రక్షణ కవచాన్ని ఏర్పాటు చేశామని.. జీవిత బీమా పథకం కింద రూ. 5 లక్షలు చెల్లిస్తామని వివరించారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు క్యాలెండర్‌ను ఏర్పాటు చేశామని.. నిర్మాణ దశను బట్టి వారానికోసారి బిల్లు చెల్లించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ఈ ఏడాది అదనంగా నియోజకవర్గానికి వెయ్యి చొప్పున మరో లక్ష ఇళ్లను మంజూరు చేయాలని యోచిస్తున్నామని భట్టి చెప్పారు.

**విద్యార్థులే రేపటి సంపద..**

పిల్లల భవిష్యత్తే రాష్ట్ర భవిష్యత్తు అని నమ్మే తమ ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు వారంలో ఆరు రోజులపాటు పౌష్టికాహారం అందిస్తోందని భట్టి విక్రమార్క చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉదయం అల్పాహారంతోపాటు వారంలో రెండు రోజులు పాలు, రెండు రోజులు రాగి జావ అందిస్తామన్నారు. ఇంటర్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభిస్తున్నామని వెల్లడించారు.

**రైతు సంక్షేమానికి పెద్దపీట..**

రాష్ట్రంలో 68,89,955 మంది పట్టాదారులకు రైతుభరోసా కింద రూ. 3,446.94 కోట్లు విడుదల చేశామని తెలిపారు. రాబోయే 45 రోజుల్లో మూడు విడతల్లో ఈ నిధులు నేరుగా రైతుల ఖాతాల్లో జమవుతాయని స్పష్టం చేశారు. సన్నధాన్యం సాగు చేసిన రైతులకు రెండు సీజన్లలో కలిపి బోనస్ అందించామన్నారు.

ఈ సందర్భంగా తాజా బడ్జెట్‌లో వివిధ రంగాలకు చేసిన కేటాయింపుల గురించి భట్టి వివరించారు. సమావేశంలో ఖమ్మం డీసీసీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, మాజీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య తదితరులు పాల్గొన్నారు.



# అవగాహనలేమితో తెలంగాణ పరువు తీస్తున్నాడు

'నల్లమల సరిహద్దులు, కృష్ణా–గోదావరి జలాలు, సుంకేశుల ప్రాజెక్టుల మీదే కాదు..కళ్ల ముందున్న సంస్థలపై కూడా సీఎంకు కనీస అవగాహన లేదు. ప్రాథమిక అవగాహన లేకుండా సీఎం తెలంగాణ పరువు తీస్తున్నాడు.

ఇక్రిశాట్ ఏ ఒక్క దేశానికీ చెందినది కాదు..ఇది సీజీఐఏఆర్ వ్యవస్థలో భాగమైన స్వతంత్ర అంతర్జాతీయ పరిశోధనా సంస్థ'అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. దీని ఏర్పాటులో ఎఫ్ఏఓ, యూఎన్డీపీ, వరల్డ్ బ్యాంక్ కీలక పాత్ర పోషించాయని, ప్రారంభంలో ఫోర్డ్, రాక్‌ఫెల్లర్ ఫౌండేషన్లతోపాటు భారత ప్రభుత్వం, పలు దేశాల మద్దతుతో నడుస్తున్న గ్లోబల్ వేదిక అని వివరించారు. 'దాన్ని అమెరికా రీసెర్చ్ సెంటర్ అనడం దారుణం.

ఇంత ప్రాథమిక విషయాలు కూడా తెలియని స్థితిలో రాష్ట్రాన్ని నడిపిస్తున్నారు. దీంతో తెలంగాణ ప్రయోజనాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయి'అని హరీశ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రతి వ్యాఖ్య బాధ్యతాయుతంగా, వాస్తవాల ఆధారంగా ఉండాలని సూచించారు. ఇప్పటికైనా నోటికి వచ్చినట్టు మాట్లాడటం మానుకొని, వాస్తవాలు తెలుసుకొని మాట్లాడండి అని హితవు పలికారు.

# భవన నిర్మాణ నిబంధనల్లో మార్పులు



ఈకబురు, హైదరాబాద్: టీడీఆర్ (ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్) వినియోగాన్ని పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం గత జనవరిలో జారీ చేసిన ఉత్తర్వులతో ఫలితం కనిపించకపోవడంతో కీలక సవరణలు చేస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ బిల్డింగ్ రూల్స్-2012 నిబంధనలను కొంతమేర సరళీకరించింది. స్టేక్ హోల్డర్ల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిశీలించి ఈ నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొంది. సాధారణ రియల్టర్లకు ఉపశమనం ఇచ్చేలా వెసులుబాటు కల్పించింది. ఈ మేరకు స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేశ్‌రంజన్ జీఓ నంబరు 95 జారీ చేశారు.

**హైరైజ్ భవనమంటే...**

ఇక నుంచి 21 మీటర్లు, అంతకంటే ఎక్కువ ఎత్తు గల భవనాలను మాత్రమే హైరైజ్ భవనాలుగా పరిగణిస్తారు. అయితే పారిశ్రామిక భవనాల్లోని చిమ్నీలు, కూలింగ్ టవర్లు, ఇతర భవనాల్లోని వాటర్ ట్యాంకులు, ఆర్కిటెక్చరల్ డిజైన్లను ఈ ఎత్తు లెక్కలోకి తీసుకోరు. ఇప్పటి వరకు 18 మీటర్ల ఎత్తు, అంతకంటే ఎక్కువ ఉంటే హైరైజ్‌గా పరిగణించేవారు. 750 చదరపు మీటర్ల నుంచి 2000 చదరపు మీటర్లలోపు విస్తీర్ణం ఉన్న ప్లాట్లలో 18 మీటర్ల నుంచి 21 మీటర్ల ఎత్తు వరకు భవనాలను నిర్మించాలంటే టీడీఆర్ వినియోగించడం తప్పనిసరి. పార్కింగ్, ఇతరత్రా నిబంధనలు పాటించాల్సి ఉంటుంది.

హైరైజ్ భవనాల్లో టీడీఆర్ వినియోగంతో 10 శాతం వరకు సెట్‌బ్యాక్స్‌లో మినహాయింపు పొందొచ్చు. అయితే అన్ని వైపులా కనీసం 7 మీటర్ల సెట్‌బ్యాక్ తప్పనిసరి. నాన్-హైరైజ్ భవనాలకు కూడా కనీస సెట్‌బ్యాక్‌లు పాటిస్తూ టీడీఆర్ ద్వారా రాయితీ పొందొచ్చు. మాస్టర్ ప్లాన్ రోడ్లలో మార్పులు చేసినా, తగ్గించినా, తొలగించినా, దరఖాస్తుదారులు అభివృద్ధి/కన్వర్షన్ చార్జీలు చెల్లించాలి. లేదా చార్జీలకు సమానమైన టీడీఆర్‌ను సమర్పించొచ్చు. టీడీఆర్ వినియోగంతో 2,000 చదరపు మీటర్ల కంటే ఎక్కువ విస్తీర్ణం ఉన్న ప్లాట్లలో రోడ్డు వెడల్పు ఆధారంగా అదనపు అంతస్తులకు అనుమతి ఇస్తారు.

**40 అడుగుల రోడ్డు: 3 అదనపు అంతస్తుల వరకు**
**60 అడుగుల రోడ్డు: 4 అదనపు అంతస్తుల వరకు**
**80 అడుగుల రోడ్డు: 5 అదనపు అంతస్తుల వరకు**
**ఫైర్, ఎయిర్‌పోర్ట్ అథారిటీ నిబంధనలను పరిగణనలోకి తీసుకుంటారు.**

**గత జనవరిలో జారీ చేసిన జీఓకు చేసిన సవరణల మేరకు..**

10 నుంచి 20 అంతస్తుల లోపు హైరైజ్ భవనాల్లో 10 అంతస్తులపైన ఉన్న మొత్తం బిల్టప్ ఏరియాలో 3% టీడీఆర్ వినియోగం తప్పనిసరి. 20 అంతస్తులకు పైబడిన భవనాలకు 20 అంతస్తుల పైన ఉన్న ఏరియాలో 5% టీడీఆర్ తప్పనిసరి. నిర్మాణ అనుమతి సమయంలో 50% టీడీఆర్, మిగిలిన 50% టీడీఆర్‌ను ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ (ఓసీ) జారీకి ముందు సమర్పించాల్సి ఉంటుంది. ఈ ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వస్తాయని, గెజిట్‌లో ప్రచురించాలని పేర్కొన్నారు.

గత జనవరిలో జారీ చేసిన జీఓ మేరకు 'క్యూర్' పరిధిలో పది అంతస్తులు దాటిన హైరైజ్ భవనాల్లో 11వ అంతస్తు నుంచి అన్ని అంతస్తులకు బిల్టప్ ఏరియాలో 10 శాతం టీడీఆర్ తప్పనిసరి అని పేర్కొన్నారు. అనుమతి పొందే సమయంలోనే మొత్తం టీడీఆర్ ఇవ్వాల్సి ఉంటుంది. ప్రస్తుత సవరణలతో అనుమతి సమయంలో 50 శాతం టీడీఆర్, భవన నిర్మాణం పూర్తయ్యాక ఓసీ జారీ సమయంలో మిగతా 50 శాతం టీడీఆర్ సమర్పిస్తే సరిపోతుంది. ఇది సాధారణ రియల్టర్లకు ఎంతో ఉపశమనంగా ఉంటుందని టౌన్ ప్లానింగ్ అధికారులు పేర్కొన్నారు.

# బొగ్గు వాయువీకరణతో ఇంధన భద్రత



"దేశంలో పెరుగుతున్న ఇంధన డిమాండ్‌ను తీర్చడంలో బొగ్గు కీలకపాత్ర పోషిస్తోంది. దాదాపు 74% విద్యుత్తు.. బొగ్గు ద్వారానే ఉత్పత్తి అవుతోంది. 2047 నాటికి బొగ్గు డిమాండ్ 1.7 బిలియన్ టన్నులకు చేరనుంది. మరోవైపు భారతదేశం తన అవసరాల కోసం ముడిచమురులో 83%, సహజవాయువులో 50%, మిథనాల్, ఎరువుల్లో 90%కి పైగా దిగుమతులపైనే ఆధారపడాల్సి వస్తోంది. అంతర్జాతీయ ప్రతికూల పరిస్థితులు, ధరల్లో మార్పుల కారణంగా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. బొగ్గును వాయువుగా మార్చడం ద్వారా ఈ సమస్యలకు చెక్ పెట్టి దేశంలో ఇంధన భద్రతను బలోపేతం చేయొచ్చు. 2030 నాటికి 100 బిలియన్ టన్నుల మేర బొగ్గు వాయువీకరణ పూర్తి చేయాలనే సంకల్పంతో నేషనల్ కోల్ గ్యాసిఫికేషన్ మిషన్ ప్రారంభించాం. ఇందుకోసం రూ.8,500 కోట్ల విలువైన ప్రోత్సాహక పథకాన్ని అమల్లోకి తెచ్చాం. బొగ్గును వినియోగంలోకి తీసుకురావడం కోసం భూగర్భ బొగ్గు వాయువీకరణ వంటి అధునాతన సాంకేతికతను ఉపయోగించుకొనేందుకు చర్యలు తీసుకుంటున్నాం. దీనితో దిగుమతులపై ఆధార పడటం తగ్గి పారిశ్రామిక అభివృద్ధి వేగవంతమవుతుంది" అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# అప్పుడు ఐటీ... ఇప్పుడు క్వాంటం

హైదరాబాద్ లో ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ లో ఈవో సౌత్ ఏషియా లెర్నింగ్ సమ్మిట్ 2026, ట్రాన్స్ ఫార్మింగ్ ఏఐ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సదస్సులో ది ఫ్యూచర్ ఆఫ్ ఎవ్రీథింగ్ అనే అంశంపై సీఎం అభిప్రాయాలను పంచుకున్నారు. నాలెడ్జి ఎకానమీదే భవిష్యత్తు అని ఆలోచన చేసి టెక్నాలజీని ప్రోత్సహించి ఐటీని అందిపుచ్చుకున్నామని స్పష్టం చేశారు. వ్యవసాయ ఆధారిత రాష్ట్రంగా ఉన్న అప్పటి ఉమ్మడి ఏపీని పారిశ్రామిక రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతోనే ఆర్థిక సంస్కరణల్ని అందిపుచ్చుకున్నామన్నారు. ఐటీకి ఇచ్చిన ప్రోత్సాహం కారణంగానే బెంగుళూరు, చెన్నై లాంటి నగరాలను వదిలి మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ లోకి అడుగుపెట్టిందన్నారు. ఐఎస్ బీ, జీనోమ్ వ్యాలీ లాంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు వచ్చాయన్నారు. గతంలో తీసుకున్న నిర్ణయాల వల్లే ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాలూ ఫార్మా రంగంలోనూ నెంబర్ వన్ గా ఉన్నాయన్నారు. కరోనా సమయంలోనూ ప్రపంచానికి హైదరాబాద్ లోని జీనోమ్ వ్యాలీ వ్యాక్సీన్ అందించిందన్నారు. రాజకీయ కారణాల వల్ల ఏపీ రెండు రాష్ట్రాలుగా విడిపోయినా గతంలో తీసుకువచ్చిన సంస్కరణలు తెలుగు ప్రజల తలసరి ఆదాయాన్ని పెంచాయన్నారు.

ఇప్పుడు ఇక క్వాంటం, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, డ్రోన్స్ లాంటి భవిష్యత్ టెక్నాలజీలతో రాష్ట్రంలో సుపరిపాలన అందించేలా కార్యాచరణ చేస్తున్నామని అన్నారు. గ్రీన్ హైడ్రోజన్ గ్రీన్ అమ్మోనియా లాంటి రంగాలు విద్యుత్ రంగాన్ని శాసిస్తాయని సుస్థిర విద్యుత్ ఉత్పాదనతో విద్యుత్ ఛార్జీలు పెంచాల్సిన అవసరం రాబోదన్నారు. ప్రస్తుతం యుద్ధ ప్రభావం నేపథ్యంలో ఎల్పీజీ కొరత ఏర్పడిందని ఈ కారణంగానే పైప్డ్ నాచురల్ గ్యాస్ సరఫరా కీలకంగా మారిందన్నారు. యుద్ధానంతర పరిస్థితుల రీత్యా వివిధ అంశాల్లో మనల్ని మనం సర్దుబాటు చేసుకోవాల్సిన అంశాలు తలెత్తాయన్నారు. దక్షిణ భారత్ లోనే గ్రీన్ ఇంధనం ఉత్పత్తిలో ఏపీ అగ్రస్థానంలో ఉంటుందన్నారు. ప్రస్తుతం ఏఐ లాంటి టెక్నాలజీ ద్వారా తిరుమల లాంటి పుణ్యక్షేత్రాల్లో దర్శనాల కోసం వేచి ఉండే సమయాన్ని కుదించగలిగామని వేగంగా దర్శనాలు చేయించే సామర్థ్యాన్ని 15 నుంచి 20 శాతానికి పెంచగలగామన్నారు. ఆధునిక ల్యాబ్ ద్వారా ప్రసాదం తయారీలో వినియోగించే పదార్థాలను నిత్యం పర్యవేక్షిస్తున్నామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గతంలో లా కల్తీ నెయ్యి వినియోగించేందుకు ఇక ఆస్కారం ఉండబోదన్నారు. రాష్ట్ర ప్రజల ఆరోగ్యాన్ని నిరంతరం తెలుసుకునేలా డిజిటల్ హెల్త్ రికార్డులు రూపొందిస్తున్నామన్నారు. త్వరలో ఏఐ డాక్టర్ సేవలతో పాటు రైతులకు ఉపకరించేలా ఏఐ ఆగ్రానమిస్ట్ సేవలు అందించబోతున్నామన్నారు.

**యువపారిశ్రామిక వేత్తలకు ఏపీ స్వాగతం**

పాలనలో ఇవాళ తీసుకున్న నిర్ణయాలన్నీ రేపటికి చరిత్ర అవుతాయని..గతంలో తీసుకున్న స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలు ఫలితాలు ఇచ్చాయన్నారు. ప్రస్తుతం అమరావతిని టెక్నాలజీ అనుసంధానించి స్మార్ట్ సిటీగా బ్లూ గ్రీన్ రాజధానిగా నిర్మిస్తున్నామని అన్నారు. రాజధాని నిర్మాణంతో పాటు పోలవరం ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నామని అన్నారు. గోదావరిలో వచ్చే 50 లక్షల క్యూసెక్కుల వరదను తట్టుకునేలా ఈ ప్రాజెక్టు నిర్మాణం జరుగుతోందన్నారు. ప్రాజెక్టు పూర్తి అయితే ఇతర రాష్ట్రాలకు కూడా ప్రయోజనాలు కలిగేలా చేయవచ్చన్నారు. ఏపీలో మూడు రీజియన్లుగా అభివృద్ధి ప్రాజెక్టులు చేపడుతున్నామన్నారు.అమరావతిలో త్వరలోనే క్వాంటం కంప్యూటర్ పనిచేయటం ప్రారంభిస్తుందని సీఎం వివరించారు. త్వరలోనే క్వాంటం కంప్యూటర్ తయారీకి అవసరమైన పరికరాల తయారీ కూడా చేసేలా ప్రణాళికలు చేశామన్నారు. ఇప్పుడు గూగుల్ విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటు చేయబోతోందని.. రిలయన్స్ కూడా డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చిందన్నారు. 2047 స్వర్ణాంధ్ర ద్వారా రాష్ట్రాభివృద్ధికి విజన్ రూపకల్పన చేశామన్నారు. వ్యవసాయం, సేవల రంగం, పారిశ్రామిక రంగం అభివృద్ధికి వీలుగా ప్రణాళికలు రూపొందించుకున్నామని వివరించారు. ఉద్యాన, ఆక్వా రంగాల్లో కూడా ఎగుమతుల ద్వారా వృద్ధి సాధించేలా చర్యలు చేపట్టామని వివరించారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో యువ పారిశ్రామిక వేత్తల అవసరం చాలా ఉందని..దీనిని అందిపుచ్చుకోవాలని కోరుతున్నానని సీఎం అన్నారు. ఏపీని దేశంలోనే అగ్రస్థాయి ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేలా విజన్ డాక్యుమెంట్ రూపొందించామని..15 శాతం వృద్ధి రేటు నిలకడగా కొనసాగేలా చర్యలు తీసుకున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.

**పీపీపీలది సక్సెస్ ఫార్ములా**

ఆర్థిక సంస్కరణలు అందిపుచ్చుకుంటూ పీపీపీ విధానంలో చేపట్టిన జేగూరుపాడు విద్యుత్ ప్రాజెక్టు చేపట్టామని సీఎం వెల్లడించారు. 30 ఏళ్ల తర్వాత ఆ ఆస్తి మళ్లీ ప్రభుత్వానికి తిరిగివచ్చిందని సీఎం అన్నారు. చాలా రంగాల్లో ఇదే సక్సెస్ ఫార్ములాగా మారిందన్నారు. భారత్ లో చేపట్టిన గోల్డెన్ క్వాడ్రిలేటరల్ రోడ్డు, ఎయిర్ పోర్టులు ఇలా వేర్వేరు ప్రాజెక్టులు విజయం సాధించాయన్నారు. వేర్వేరు సంస్కరణల ఫలితంగా సంపద పెరిగిందని .. అదే సమయంలో సమాజానికి వెనక్కు తిరిగి ఇవ్వాలన్న ఆలోచన ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గిరిజనులు పండించే అరకు కాఫీని మార్కెటింగ్ చేసేందుకు గతంలో నాందీ ఫౌండేషన్ ఏర్పాటు చేశామని.. ఇప్పుడు దానిని ప్రపంచ వ్యాప్తంగా ప్రమోట్ చేసే బాధ్యతను ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆనంద్ మహీంద్రా తీసుకున్నారని వెల్లడించారు. సమాజంలో అట్టడుగున ఉండిపోయిన పేదవారిని ఆదుకునేందుకు పీ4 ఎంబీకే 1020 కార్యక్రమం అమలు చేస్తున్నామన్నారు. పేదలకు చేయూత అనేది చాలా కీలకమని తద్వారా వారు సామాజికంగా ఆర్థికంగా పైకి ఎదగగలుగుతారని సీఎం వివరించారు. వివిధ దేశాల్లో వయోవృద్ధుల సంఖ్య పెరుగుతోందని ..2047 తర్వాత భారత్ లోనూ ఇదే సమస్య వచ్చే అవకాశం ఉందని సీఎం అన్నారు. దక్షిణ భారత్ లోనూ ఫెర్టిలిటీ రేటు పెరిగేలా చర్యలు చేపట్టాల్సి ఉందన్నారు. అందుకే పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీ ద్వారా ప్రోత్సాహం కల్పించాలని నిర్ణయించామన్నారు.



**గత పాలనలో అంతా విధ్వంసమే**

2024 లో మళ్లీ తాము అధికారంలోకి వచ్చే సమయానికి ఏపీ అంతా సర్వనాశనం అయ్యిందని..గత పాలకులు ఐదేళ్ల పాలనా కాలంలో బ్రాండ్ పోయిందని.. వ్యవస్థలు సర్వనాశనం అయ్యాయని వివరించారు. రాష్ట్ర విభజన కంటే దారుణంగా రాష్ట్ర పరిస్థితి తయారైందని అన్నారు. ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడే పరిస్థితి వచ్చిందని .. అయితే 2024లో కూటమి అధికారంలోకి వచ్చాక కొన్ని ప్రోగ్రెసివ్ నిర్ణయాలు తీసుకుని సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన చేస్తున్నామని వివరించారు. ప్రస్తుతం పెట్టుబడుల్ని ఆకర్షించటంలో ఏపీ అగ్రస్థానంలో ఉందని వివరించారు. గతంలో అమరావతి నిర్మాణం జరుగుతుండగా గత పాలకులు శ్మశానం అని గేలి చేసి విధ్వంసం చేశారన్నారు. ఇప్పుడు మళ్లీ దానిని పునర్నిర్మిస్తున్నామని అన్నారు. పోలవరం ప్రాజెక్టును కూడా 2019 వరకూ 72 శాతం పనులు పూర్తి చేశామని గత పాలకులు పట్టించుకోక విధ్వంసం చేశారన్నారు. రూ.440 కోట్లతో నిర్మించిన డయాఫ్రాం వాల్ ధ్వంసం అయ్యిందని .. మళ్లీ అదే పనిని రూ. వెయ్యి కోట్లతో చేపట్టాల్సి వచ్చిందన్నారు.

**– సమ్మిట్ లో చంద్రబాబు విజన్ ప్రజెంటేషన్**

ఈఓ సౌత్ ఏసియా లెర్నింగ్ సమ్మిట్ 2026లో హైదరాబాద్ ను హైటెక్ సిటిగా మలిచిన తీరుపై నిర్వాహకులు వీడియోను ప్రదర్శించారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రపంచ ఐటీ కేంద్రంగా హైదరాబాద్ ను తీర్చిదిద్దటంలో చంద్రబాబు విజన్ ను నిర్వాహకులు ఈ వీడియోలో ప్రదర్శించారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ను 2.4 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా మార్చేందుకు ప్రణాళికలు చేస్తున్నారంటూ దాంట్లో పేర్కొన్నారు. 1995 నుంచి హైటెక్ సిటీ నిర్మాణం, జీనోమ్ వ్యాలీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, మైక్రోసాఫ్ట్ లాంటి కంపెనీల రాక లాంటి అంశాలను ప్రస్తావిస్తూ వీడియో ప్రదర్శించారు. ప్రస్తుతం క్వాంటం వ్యాలీ, ఏఐ పై ఏపీ ఫోకస్ పెట్టిందంటూ ఇచ్చిన ప్రజెంటేషన్ సౌత్ ఏసియా లెర్నింగ్ సమ్మిట్ కు హాజరైన పారిశ్రామికవేత్తలను విశేషంగా ఆకట్టుకుంది.

## సొంత శకాన్ని సృష్టించుకున్నారు: షా



, జె.పి.నడ్డా, పీయూష్ గోయల్, అశ్వినీ వైష్ణవ్, భాజపా జాతీయాధ్యక్షుడు నితిన్ నబీన్ తదితరులు సామాజిక మాధ్యమాల్లో శ్లాఘించారు. దశాబ్దాలుగా అందిస్తున్న సేవలతో మోదీ తనకంటూ ఒక సొంత శకాన్ని సృష్టించుకున్నారని షా చెప్పారు. ఇలాంటి సరికొత్త భారతావనిని తీర్చిదిద్దాలంటే జీవితకాల కృషి అవసరమని, మోదీ అదే చేశారని వివరించారు. ఎలాంటి సెలవు లేకుండా సుమారు 24 ఏళ్లుగా ప్రభుత్వాధినేతగా సేవలు అందించడం ఆయన సంకల్పశుద్ధికి నిదర్శనమన్నారు.

"మోదీ మూడుసార్లు గుజరాత్ సీఎంగా ఉన్నారు. మూడుసార్లు దేశానికి ప్రధాని అయ్యారు. ఆయనపై ప్రజల్లో విశ్వాసం, ఆదరణ, మద్దతు రోజురోజుకీ పెరుగుతూనే ఉన్నాయి. సేవ, కఠిన శ్రమ, అంకితభావం అనే బలమైన వేర్లతో ఆయన వీటిని సాధిస్తున్నారు. ఇదొక అరుదైన గౌరవం.. అసమాన సేవ" అని పొగడ్తలు కురిపించారు. వికసిత భారత్ సాధన ధ్యేయంగా.. పేదలు, యువత, మహిళలు, రైతుల సాధికారత కోసం ఒక దార్శనికతతో మోదీ పనిచేస్తున్నారని నడ్డా చెప్పారు. దానివల్ల ప్రపంచ దేశాల్లో భారత్ ఎంతో ఆత్మవిశ్వాసంతో ప్రాభవాన్ని చాటుకుంటోందన్నారు.

# ప్రభుత్వాధినేతష గా మోదీ రికార్డు

''మోదీ జీవితమంతా నిరంతర సేవా ప్రయాణం. ప్రధానిగా ఆయన సేవా దృక్పథం దేశాన్ని మరింత బలోపేతం చేస్తూనే ఉంది. మోదీ నాయకత్వంలో పేదలు, యువత, రైతులు, అన్నదాతల సాధికారతకు పెద్దపీట వేస్తూ దేశం 'వికసిత్ భారత్' దిశగా సాగుతోంది'' అన్నారు.

**ఎన్నెన్ని రికార్డులో!**

మోదీ తొలిసారి 2001లో గుజరాత్ సీఎంగా బాధ్యతలు చేపట్టారు. 2014లో ప్రధానిగా ఎన్నికయ్యే దాకా సీఎంగా కొనసాగారు. గుజరాత్‌కు ఎక్కువ కాలం సీఎంగా చేసిన నాయకుడిగా రికార్డు సృష్టించారు. 2001 అక్టోబర్ 7 నుంచి 2014 మే 21 దాకా 13 ఏళ్లకు పైగా సీఎంగా సేవలందించారు. 2001, 2002, 2007, 2012ల్లో నాలుగు అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచారు. ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఎక్కువకాలం పనిచేసి, ప్రధానమంత్రిగా ఎన్నికైన అరుదైన నాయకుడు కూడా మోదీయే.

స్వతంత్ర భారతదేశంలో జన్మించిన తొలి ప్రధానిగా మోదీ మరో రికార్డు నెలకొల్పారు. మోదీకి ముందు ప్రధానులుగా చేసిన వారంతా స్వాతంత్ర్యానికి ముందు పుట్టిన వారే.

ప్రధానిగా రెండు పర్యాయాల పదవీ కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న ఏకైక కాంగ్రెసేతర నేత మోదీ. ప్రస్తుతం వరుసగా మూడో టర్మ్‌లో పదవిలో కొనసాగుతున్నారు.

వరుసగా 3 సార్లు బీజేపీని అధికారంలోకి తీసుకొచ్చిన నాయకుడిగా మోదీ మరో ఘనత సాధించారు. ఆయన సారథ్యంలో 2014, 2019, 2024ల్లో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.

వరుసగా ఎక్కువకాలం పదవిలో రెండో ప్రధానిగా ఇందిరాగాంధీ రికార్డును మోదీ గతేడాది బద్ధలు కొట్టారు. ఇందిర 1966 జనవరి 24 నుంచి 1977 మార్చి 24 దాకా 4,077 రోజుల పాటు వరుసగా పదవిలో ఉన్నారు. మోదీ 2025 జూలై 25న ఆ రికార్డును దాటేశారు.

అత్యధిక కాలం ప్రధానిగా చేసిన రికార్డు నెహ్రూదే. ఆయన 1947 ఆగస్టు 15 నుంచి 1964 మే 27న మరణించేదాకా 16 ఏళ్ల 286 రోజులపాటు పదవిలో ఉన్నారు. మోదీ నాలుగోసారి ప్రధానిగా ఎన్నికైతే ఆ రికార్డును తిరగరాసే అవకాశముంది.

నెహ్రూ మూడు వరుస ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించారు. ఈ రికార్డును మోదీ ఇప్పటికే సమం



చేశారు. వచ్చే ఎన్నికల్లోనూ బీజేపీని గెలిపిస్తే ఆ రికార్డునూ

**అధిగమిస్తారు.**

ఆరు వరుస ఎన్నికల్లో ఒక పార్టీ పక్ష నేతగా ఎన్నికైన ఏకైక నాయకుడు కూడా మోదీయే. 2002, 2007, 2012లో గుజరాత్ అసెంబ్లీలో బీజేపీ పక్షనేతగా వ్యవహరిస్తూ ముఖ్యమంత్రి అయ్యారు. తర్వాత 2014, 2019, 2024లో లోక్‌సభ ఎన్నికల్లో నెగ్గి బీజేపీపక్ష నేతగా, ప్రధానిగా ఎన్నికయ్యారు.

# ఉద్రిక్తతల వేళ..ప్రధాని మోదీ కీలక భేటీ



పెట్రోలియం ఉత్పత్తులు, ఎరువుల లభ్యత, విద్యుత్ రంగాలకు సంబంధించిన పరిస్థితులపై సమీక్ష జరిపారు. దేశవ్యాప్తంగా ఇంధనం నిరంతరాయంగా సరఫరా చేయడం, సరకు రవాణాలో ఇబ్బందులు లేకుండా చూడటమే ఈ సమావేశం ప్రధాన ఉద్దేశమని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.

రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోంమంత్రి అమిత్ షా, వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ చౌహాన్, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్, జేడీ నడ్డా, పీయూష్ గోయల్, అశ్వినీ వైష్ణవ్, రామ్మోహన్ నాయుడు, హర్దీప్ సింగ్ పురీ, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ సహా పలుశాఖల కీలక అధికారులు ఈ ఉన్నత స్థాయి సమావేశంలో పాల్గొన్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. పశ్చిమాసియలో నెలకొన్న పరిస్థితులను సమీక్షించడంతోపాటు పెట్రోలియం ఉత్పత్తులు సహా నిత్యావసర వస్తువుల సరఫరాకు అంతరాయం కలగకుండా ఉండేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపాయి

# ఇజ్రాయెల్ అణు కేంద్రమే లక్ష్యంగా... క్షిపణుల వర్షం

నెగెవ్ ఎడారిలోని ఇజ్రాయెల్ ప్రధాన అణు పరిశోధన కేంద్రమే లక్ష్యంగా దాడులకు దిగింది. దాని సమీపంలోని అరాద్, డిమోనా పట్టణాలపై బాంబుల వర్షం కురిపించింది. వందల కిలోల వార్‌హెడ్లతో కూడిన బాలిస్టిక్ క్షిపణులను కూడా ప్రయోగించింది. ఈ ఘటనలో కనీసం 180 మందికిపైగా గాయపడినట్లు సమాచారం. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ దాడిలో పలు భవనాలు ధ్వంసమయ్యాయి. ఇరాన్ క్షిపణులను అడ్డుకోవడంలో అత్యాధునిక ఇజ్రాయెల్ గగనతల రక్షణ వ్యవస్థ ఘోరంగా విఫలం కావడం గమనార్హం. ఇరాన్ దాడిలో ఎవరూ మరణించకపోవడం నిజంగా అద్భుతమేనని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు అన్నారు. అరాద్‌లో ఘటనా స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ యుద్ధంలో అనుకున్న లక్ష్యం కచ్చితంగా సాధిస్తామని తేల్చిచెప్పారు.

అంతర్జాతీయ సమాజం తమకు సహకరించాలని కోరారు. తద్వారా యుద్ధం మరింత తీవ్రతరం కావడం తథ్యమని సంకేతాలిచ్చారు. ఇరాన్ బాలిస్టిక్ మిస్సైళ్లు తమ డిఫెన్స్ వ్యవస్థలను ఛేదించుకుని ఎలా రాగలిగాయన్న దానిపై ఇజ్రాయెల్ అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. ఆదివారం ఉత్తర ఇజ్రాయెల్‌లో వైమానిక దాడిలో ఒకరు మృతిచెందారు. ఈ దాడికి పాల్పడింది తామేనని లెబనాన్ హెజ్‌బొల్లా మిలిటెంట్లు ప్రకటించారు. ఆదివారం ఉదయం ఇజ్రాయెల్‌లో సైరన్ల మోతలు వినిపించాయి.

టెల్ అవీవ్‌పై క్షిపణి దాడులు

సౌదీ అరేబియా, యూఏఈ సహా ఇతర గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలే లక్ష్యంగా ఇరాన్ క్షిపణులు, డ్రోన్లు ప్రయోగించింది. ఇరాన్ ఆయుధాలను మధ్యలోనే కూల్చివేశామని ఆయా దేశాలు వెల్లడించాయి. ఇరాన్‌లోని అండిమెష్క్ సిటీ ఆసుపత్రిపై భారీ దాడి జరిగింది. రోగులు, వైద్యులను మరో నగరానికి తరలించారు. ఈ దాడికి ఇజ్రాయెల్ కారణమని భావిస్తున్నారు. హెజ్‌బొల్లా మిలిటెంట్లు తమ ఆయుధాలను ఇజ్రాయెల్ సరిహద్దుకు తరలిస్తున్నారు. లెబనాన్‌లోని ఖస్మియే వంతెనను ఇజ్రాయెల్ ధ్వంసం చేసింది. ఉత్తర సరిహద్దుకు సమీపంలోని లెబనాన్ నివాసాలను ధ్వంసం చేయాలని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి కట్జ్ తమ సైన్యాన్ని ఆదేశించారు. ఇజ్రాయెల్ దాడుల్లో లెబనాన్‌కు ఇప్పటికే వెయ్యి మందికిపైగా మృతిచెందారు. 10 లక్షల మంది సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోయారు. హెజ్‌బొల్లా గ్రూప్ వందలాది రాకెట్లను ఇజ్రాయెల్‌పై ప్రయోగించింది. ఇజ్రాయెల్‌లో కీలక నగరం టెల్ అవీవ్‌పై ఇరాన్ ఆదివారం బాలిస్టిక్ క్షిపణితో దాడికి దిగింది. ఈ దాడిలో పలువురు గాయపడినట్లు తెలిసింది. హార్ముజ్ నుంచి రాకపోకలు సాగించేందుకు కొన్ని దేశాల నౌకలకు తాజాగా అనుమతి లభించింది. ఇందులో భారత్, జపాన్, చైనా, పాకిస్తాన్, తుర్కియే చమురు నౌకలు ఉన్నాయి.

**ప్రపంచానికి పెనుముప్పు ఇరాన్: నెతన్యాహు**

ఇరాన్ వద్ద అత్యంత ప్రమాదకరమైన మారణాయుధాలు ఉన్నాయని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఆదివారం ఆరోపించారు. డీగో గార్సియా దీవిపై జరిగిన దాడిని ప్రస్తావించారు. సుదూరంలో ఉన్న యూరప్ దేశాలపైనా దాడి చేసే సామర్థ్యం ఇరాన్‌కు ఉన్నట్లు దీన్నిబట్టి తెలుస్తోందని అన్నారు. ప్రపంచానికి ఇరాన్ పెనుముప్పుగా మారిందని ఆందోళన వ్యక్తంచేశారు. ప్రజలందరి బాగు కోసమే అమెరికాతో కలిసి తాము పోరాడుతున్నామని తేల్చిచెప్పారు. శనివారం రాత్రి రెండు పట్టణాలపై దాడులకు దిగడం అత్యంత దారుణమని మండిపడ్డారు. సాధారణ జనావాసాలను ఇరాన్ టార్గెట్ చేసిందన్నారు. ప్రజలను హత్య చేయాలన్నదే ఇరాన్ అసలు ఉద్దేశమని విమర్శించారు. అదృష్టవశాత్తూ ఈ దాడుల్లో ఎవరూ చనిపోలేదని వ్యాఖ్యానించారు.

హార్ముజ్‌ను తెరవకుంటే వినాశనమే: ట్రంప్

హార్ముజ్ నుంచి నౌకల రాకపోలకు అడ్డంకులు సృష్టిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌ను హెచ్చరించారు. జల సంధిని 48 గంటల్లోగా పూర్తిగా తెరవాలని తేల్చి చెప్పారు. తమ మాట వినకపోతే ఇరాన్‌కు తగిన బుద్ధి చెప్తామని అన్నారు. ఇరాన్‌లోని విద్యుత్ కేంద్రాలను, ఇతర సదుపాయాలను సర్వనాశనం చేస్తామని తేల్చిచెప్పారు. ట్రంప్ హెచ్చరికపై ఇరాన్ పార్లమెంటరీ స్పీకర్ మొహమ్మద్ బాఘేర్ గలిబాఫ్ తీవ్రంగా స్పందించారు. తమ జోలికి రావొద్దని సూచించారు. తమ విద్యుత్ ప్లాంట్లు, మౌలిక సదుపాయాలపై దాడి చేస్తే హార్ముజ్‌ను పూర్తిగా మూసివేస్తామని తేల్చి చెప్పారు. అంతేగాక గల్ఫ్‌లోని అమెరికా, ఇజ్రాయెల్ స్థావరాలతో పాటు అక్కడి మౌలిక సదుపాయాలను, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ(ఐటీ) సెంటర్లను, నీటి శుద్ధి కేంద్రాలను కూడా నేలమట్టం చేస్తామని హెచ్చరించారు. శత్రు దేశాలకు తప్ప ఇతర దేశాలకు హార్ముజ్ తెరిచే ఉంటుందని ఇరాన్ సీనియర్ అధికారి అలీ మౌసావీ స్పష్టం చేశారు. నౌకాయానానికి, నావికులకు తగిన భద్రత కల్పించే విషయంలో ఐక్యరాజ్యసమితికి సహకరిస్తామన్నారు. ప్రస్తుత సంక్షోభానికి అమెరికా, ఇజ్రాయెల్ కారణమని నిందించారు.

గల్ఫ్ వ్యవస్థలను నేలమట్టం చేస్తాం: ఇరాన్

హార్ముజ్ నుంచి నౌకల రాకపోలకు అడ్డంకులు సృష్టిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌ను హెచ్చరించారు. జల సంధిని 48 గంటల్లోగా పూర్తిగా తెరవాలని తేల్చి చెప్పారు. తమ మాట వినకపోతే ఇరాన్‌కు తగిన బుద్ధి చెప్తామని అన్నారు. ఇరాన్‌లోని విద్యుత్ కేంద్రాలను, ఇతర సదుపాయాలను సర్వనాశనం చేస్తామని తేల్చిచెప్పారు. ట్రంప్ హెచ్చరికపై ఇరాన్ పార్లమెంటరీ స్పీకర్ మొహమ్మద్ బాఘేర్ గలిబాఫ్ తీవ్రంగా స్పందించారు. తమ జోలికి రావొద్దని సూచించారు. తమ విద్యుత్ ప్లాంట్లు, మౌలిక సదుపాయాలపై దాడి చేస్తే హార్ముజ్‌ను పూర్తిగా మూసివేస్తామని తేల్చి చెప్పారు. అంతేగాక గల్ఫ్‌లోని అమెరికా, ఇజ్రాయెల్ స్థావరాలతో పాటు అక్కడి మౌలిక సదుపాయాలను, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ(ఐటీ) సెంటర్లను, నీటి శుద్ధి కేంద్రాలను కూడా నేలమట్టం చేస్తామని హెచ్చరించారు. శత్రు దేశాలకు తప్ప ఇతర దేశాలకు హార్ముజ్ తెరిచే ఉంటుందని ఇరాన్ సీనియర్ అధికారి అలీ మౌసావీ స్పష్టం చేశారు. నౌకాయానానికి, నావికులకు తగిన భద్రత కల్పించే విషయంలో ఐక్యరాజ్యసమితికి సహకరిస్తామన్నారు. ప్రస్తుత సంక్షోభానికి అమెరికా, ఇజ్రాయెల్ కారణమని నిందించారు.

**అమెరికా ఎఫ్–15నూ కూల్చేశాం: ఇరాన్**

ముంబై: తమ గగనతలంలోకి అనుమతి లేకుండా ప్రవేశించిన అమెరికా యుద్ధ విమానం ఎఫ్-15ను హార్ముజ్ ద్వీపం సమీపంలో నేలకూల్చామని ఇరాన్ ఆదివారం ప్రకటించింది. ఈ మేరకు ముంబైలోని ఇరాన్ కాన్సులేట్ జనరల్ తమ సామాజిక మాధ్యమ 'ఎక్స్' ఖాతాలో ఒక పోస్ట్ పెట్టింది. ''శత్రువుల ఎఫ్-15 ఫైటర్‌జెట్ మా గగనతలంలోకి ప్రవేశించి మా గగనతల రక్షణ వ్యవస్థకు సవాల్ విసిరింది. దీంతో ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌లోని భూతలం నుంచి గగనతల లక్ష్యాలను ఛేదించే క్షిపణులు ఆ విమానం పని పట్టాయి.

# కేబినెట్ మంత్రులకు కొత్త టెన్షన్?

ప్రస్తుతం రాష్ట్రంలో రెండు పదవులు ఖాళీగా ఉన్నాయి.దీనికి తోడు ఇటీవల సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల్లో పలువురు మంత్రుల పనితీరుపై సీఎం రేవంత్‌తో పాటు అధిష్టానం అసంతృప్తితో ఉన్నట్టు తెలుస్తున్నది.ఈ క్రమంలోనే ఒకరిద్దరు మంత్రులను తప్పించి వారి స్థానంలో కొత్త వారికి చోటిస్తారని తెలుస్తున్నది. మరోవైపు మైనార్టీ శాఖ మంత్రి అజారుద్దీన్ భవితవ్యంపైనా గందరగోళం నెలకొన్నది.

ఇన్ ఎవరు? ఔట్ ఎవరు?

కేబినెట్ విస్తరణ, ప్రక్షాళన? ఉంటుందని తెలియగానే కాంగ్రెస్ సీనియర్లు ఢిల్లీ లెవల్లో జోరుగా లాబీయింగ్ చేస్తున్నట్టు తెలుస్తున్నది. గత రెండు విస్తరణలో చివరివరకూ వచ్చి మిస్ అయిన వారంతా ఇప్పుడు ఎలాగైనా మంత్రి పదవి దక్కించుకోవాలనే ఆలోచనలో ఉన్నట్టు సమాచారం. దీనికి తోడు సామాజిక వర్గాల వారీగా లెక్కలు వేసుకుంటున్నట్టు తెలుస్తున్నది. ఇటీవల మైనార్టీ కోటాలో మంత్రి పదవి దక్కించుకున్న అజారుద్దీన్ చట్టసభలకు ఇంకా ఎంపిక కాలేదు. గతంలో జూబ్లీహిల్స్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. ఇటీవల గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ఆయన్ను నామినేట్ చేసి మంత్రిగా చాన్స్ సీఎం రేవంత్ చాన్స్ ఇచ్చారు.కానీ, గవర్నర్ ఇంకా ఆయన్ను ఎమ్మెల్సీగా నామినేట్ చేయలేదు. ఇప్పికే మూడు నెలలు గడిచిపోయాయి.ఆరు నెలల్లోపు ఆయన ఎమ్మెల్సీగా నామినేట్ కాకపోతే ఆయన మంత్రి పదవి పోవడం ఖాయంగా తెలుస్తోంది.

వారికి పదవులు దక్కేనా?

ఇక ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మంత్రిగా వ్యవహరిస్తున్న ఒకాయన పనితీరుపై సీఎం రేవంత్‌తో పాటు అధిష్టానం సైతం గుర్రుగా ఉన్నట్టు తెలిసింది. ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన ఓ సీనియర్ మంత్రి, మరో మహిళా మంత్రి పనితీరుపై అధిష్టానం నారాజ్‌గా ఉన్నట్టు తెలుస్తోంది. వీరిలో ఇద్దరిని తప్పిస్తారని ప్రచారం జరుగుతోంది. మరోవైపు తనకు మంత్రి పదవి ఇవ్వాలని కొందరు సీనియర్లు పట్టుబట్టుకుని కూర్చున్నారు. చైర్మన్ పదవులు ఇచ్చినా తమకు అవసరం లేదని మొహంమీదే చెప్పేస్తున్నారు. వారిలో మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఒకరు. గతంలో తనకు మంత్రి పదవి వస్తుందని ఆయన ఆశించినా.. సామాజిక వర్గం పరంగా ఎమ్మెల్యే వివేక్‌కు మంత్రి పదవి దక్కింది. ఇకకాంగ్రెస్ సీనియర్ సుదర్శన్ రెడ్డి మంత్రి పదవి కోరగా.. ఆయనకు కేబినెట్ హోదాతో కూడిన ప్రభుత్వ సలహాదారుగా సీఎం అపాయింట్ చేశారు. చాలా మందే తమకు మంత్రి ఇవ్వాలని లాబీయింగ్ చేస్తుండగా.. ఎక్కడ తమ పదవులు పోతాయో? అని ఇప్పుడు కేబినెట్‌లో ఉన్న మంత్రులు టెన్షన్ పడుతున్నట్టు సమాచారం. పదవి పోయి వారి జాబితాలో తాను ఉన్నానా?? లేదా? అని సీఎంవో లెవల్లోపైరవీలు చేస్తున్నారట.. ఈ ఒక్కసారి చాన్స్ ఇవ్వాలని ఢిల్లీ హైకమాండ్ వద్ద మొరపెట్టుకుంటున్నట్టు టాక్ వినిపిస్తోంది. ప్రస్తుతం సీఎం వద్ద మున్సిపల్, విద్యా, హోంశాఖలు ఉన్నాయి. మరో ఇద్దరిని కేబినెట్‌లోకి తీసుకుంటే విద్యా, మున్సిపల్ శాఖలు చెరొకటి చొప్పున కేటాయించే అవకాశం ఉన్నది. హోంశాఖ మాత్రం సీఎం వద్దే ఉంటుందని తెలుస్తున్నది. మొత్తంగా కేబినెట్ విస్తరణ ఏమో కానీ, ప్రక్షాళన పేరు వింటే కొందరు మంత్రులు భయపడుతున్నట్టు సమాచారం.



## నష్ట మేఘాలు కొనసాగుతాయ్!

పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు కొనసాగుతుండడంతో భారత స్టాక్ మార్కెట్లో ప్రతికూలతలే కనిపించనున్నాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే సూచీలకు జరగాల్సిన నష్టం జరిగింది కాబట్టి భారీ పతనమేమీ కనిపించకపోవచ్చని మరికొందరు విశ్లేషకులు అంటున్నారు. అమెరికాఇరాన్ యుద్ధం ఇలాగే కొనసాగితే బ్యారెల్ చమురు ధర ఏప్రిల్ చివరకు 180 డాలర్లను అధిగమించొచ్చని సౌదీ అరేబియా చమురు అధికారులు అంటున్నారు. ఇక విదేశీ సంస్థాగత మదుపర్లు మార్చిలో ఇప్పటిదాకా 882 బి.డాలర్ల (సుమారు రూ.81 లక్షల కోట్లు) విక్రయాలు చేయడం గమనార్హం. బలహీన రూపాయి కూడా ప్రతికూలతలను తెచ్చిపెడుతోంది. నిఫ్టీ 50 సూచీకి 23,00022,900 వద్ద మద్దతు; 23,50023,800 వద్ద నిరోధం కనిపించొచ్చని సాంకేతిక నిపుణుల అంచనా. వివిధ రంగాలపై విశ్లేషకులు ఏమంటున్నారంటే..టెలికాం షేర్లు రాణించొచ్చు. వినియోగదార్ల సంఖ్య విషయంలో సానుకూల వార్తలు రావడంతో వొడాఫోన్ ఐడియా, భారతీ ఎయిర్‌టెల్ లాభాల బాటపట్టవచ్చు. వొడాఫోన్ ఐడియాలో ప్రభుత్వం తన 49% వాటాను విక్రయించాలని చూస్తుండడమూ ఈ షేరుకు కలిసిరావొచ్చు. సరఫరా వ్యవస్థలో అవాంతరాలపై వాహన కంపెనీలకు ఆందోళనలున్నాయి. ద్రవ రూప పెట్రోలియం, గ్యాస్ కొరత కారణంగా ఫోర్జింగ్, హీట్ ట్రీట్‌మెంట్, పెయింటింగ్ పనులపై దెబ్బ పడుతోంది. ముడి చమురు, రబ్బరు ధరలు పెరగడం టైర్ల పరిశ్రమ మార్జిన్లపై ఒత్తిడి తెస్తోంది. నిఫ్టీ బ్యాంక్ సూచీలో ఒత్తిడి కొనసాగొచ్చు. సమీప భవిష్యత్‌లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లపై మదుపర్ల దృష్టి కొనసాగొచ్చు. తాత్కాలిక ఛైర్మన్ విషయంలో అనిశ్చితి వల్ల బ్యాంకు షేర్లలో విక్రయాల ఒత్తిడి ఉన్నా.. ఒక శ్రేణికే పరిమితం కావొచ్చు.

మార్కెట్ సెంటిమెంటు ప్రతికూలంగా ఉండడంతో సిమెంటు కంపెనీల షేర్లు తక్కువ స్థాయిల్లో కొనసాగొచ్చు. ఇటీవల బలహీనతల నేపథ్యంలో పుంజుకునే అవకాశాన్నీ కొట్టిపారేయలేం. ఐటీ షేర్ల కదలికలు ఒక శ్రేణికి పరిమితం కావొచ్చు. సాఫ్ట్‌వేర్ యాజ్ ఏ సర్వీస్(ఎస్ఏఏఎస్) కంపెనీలపై ఏఐ టూల్స్ వల్ల ఇబ్బంది అన్న భయాలు తొలగాయి. అయితే రాబోయే త్రైమాసికాల్లో కాంట్రాక్టులపై సానుకూల స్పందనలు వచ్చేంత వరకు అప్రమత్తత కొనసాగొచ్చు. లోహ, గనుల కంపెనీల షేర్లు స్వల్పకాలంలో ఊగిసలాటకు గురికావొచ్చు. డాలరు సూచీ కదలికలు, కమొడిటీ ధరల ఆధారంగా ఇవి ట్రేడవవచ్చు. అధిక ముడి పదార్థాల వ్యయాల వల్ల మార్చి త్రైమాసిక ఫలితాలపై ఒత్తిడి కనిపించొచ్చు.

ముడి చమురు ధరల పెరుగుదల వల్ల ఎఫ్ఎమ్‌సీజీ రంగంపై మరింత ప్రభావం పడొచ్చు. వంట నూనెల ధరలు మరింత పెరగవచ్చు. రూపాయి క్షీణత వల్ల కంపెనీలపై దిగుమతి ఆధారిత ముడి పదార్థాల వ్యయాల భారం పెరగొచ్చు. యుద్ధం కారణంగా ముడి చమురు ధర భగ్గుమంటుండడంతో చమురుగ్యాస్ కంపెనీల షేర్లు కింది స్థాయుల్లో చలించొచ్చు. చమురు సూచీకి 10900 వద్ద మద్దతు 11300 వద్ద నిరోధం కనిపిస్తోంది. రిటెయిల్ ధరలను పెంచకపోతే చమురు మార్కెటింగ్ కంపెనీ ఆదాయాలపై ప్రభావం పడొచ్చు. యంత్రపరికరాల షేర్లు నష్టపోవచ్చు. కంపెనీల ఫలితాలపై చమురు ధరలు, గ్యాస్ కొరత ప్రభావం చూపించొచ్చన్న అంచనాలు ఇందుకు నేపథ్యం. ముడి పదార్థాల వ్యయాలతో పాటు, ప్రైవేటు కంపెనీలకు యుద్ధం వల్ల గిరాకీపై ప్రభావం పడుతోంది.

బలహీన మార్కెట్లో ఫార్మా షేర్లు ఒక శ్రేణికి లోబడి చలించొచ్చు. జనరిక్ సెమాగ్లుటైడ్ విక్రయాలపై అంచనాల మధ్య ప్రధాన కంపెనీల షేర్లు పెరిగే అవకాశం ఉంది. ఊగిసలాట మార్కెట్లో మదుపర్లు ఫార్మా షేర్ల వైపు చూడొచ్చు.

## రవాణా ఆలస్యం..
# ముడి పదార్థాల కొరత



దిల్లీ: పశ్చిమాసియాలో కొనసాగుతున్న సంఘర్షణల కారణంగా భారతీయ కంపెనీలు రవాణా ఆలస్యం నుంచి కీలక ముడి పదార్థాల కొరత వరకు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని భారతీయ పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) ఆదివారం తెలిపింది. ప్రపంచ వాణిజ్య ఎగుమతులు, దిగుమతులపై ఆధారపడిన రంగాలన్నింటిలో పెరుగుతున్న ఒత్తిడిని ఇది స్పష్టం చేస్తోందని తెలిపింది. ఇరాన్‌అమెరికా యుద్ధం కీలక సముద్ర మార్గాలకు అంతరాయం కలిగించి, ప్రపంచ సరఫరా వ్యవస్థలపై ఒత్తిడి తెస్తున్నందున, సంస్థలు ఇప్పటికే పర్యవసాన ప్రభావాలను చూస్తున్నాయని సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ వెల్లడించారు.

**గతంలో కంటే మెరుగైన స్థితిలో..**

సరఫరా అంతరాయాలు ఇంధన మార్కెట్లు, వాణిజ్యంపై ఒత్తిడి పెంచాయని, దిగుమతులుఎగుమతులు రెండింటినీ ప్రభావితం చేశాయని.. దీని పర్యవసానాలు తయారీ, ఇతర పరిశ్రమల్లో కనిపిస్తున్నాయని సీఐఐ పేర్కొంది. కొత్తగా సవాళ్లు ఎదురవుతున్నప్పటికీ, అంతర్జాతీయ ఒడుదొడుకులను తట్టుకునేందుకు మన దేశం గతంలో కంటే మెరుగైన స్థితిలో ఉందని తెలిపింది. నిర్మాణాత్మక సంస్కరణలు, ఆత్మనిర్భర్ భారత్ కోసం ప్రభుత్వం చేస్తున్న కృషి వంటి వాటి మద్దతుతో దేశం బలమైన స్థితికి చేరిందని బెనర్జీ వెల్లడించారు. ముడి చమురు వైవిధ్యీకరణ, ఎల్‌పీజీ ఉత్పత్తిని గరిష్ఠ స్థాయికి పెంచడం, ఎగుమతులను సులభతరం చేయడం, కరెన్సీ స్థిరీకరణ వంటి చర్యలతో ప్రభుత్వం స్పందించిన తీరు వేగంగా, ప్రణాళికాబద్ధంగా, నిరంతరాయంగా ఉందని పరిశ్రమ వర్గాలు తెలిపాయి.

**3 వారాల్లో 2,500 విమానాల రద్దు: ఎయిరిండియా**

పశ్చిమాసియా యుద్ధం కారణంగా ఎయిరిండియా గ్రూప్ గణనీయంగా ప్రభావితమైందని సంస్థ అధిపతి క్యాంప్‌బెల్ విల్సన్ వెల్లడించారు. అయితే దాని ఆర్థిక ప్రభావం ఇంకా పూర్తిగా కనపడలేదని పేర్కొన్నారు. అనవసరమైన ఖర్చులపై గతంలో కంటే కఠినమైన నియంత్రణ ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయెల్‌ఇరాన్‌ల మధ్య సంఘర్షణ ప్రారంభమైనప్పటి నుంచి ఎయిరిండియా, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్‌లు ఇతర విమానయాన సంస్థల్లానే కార్యకలాపాల అంతరాయాలతో సతమతమవుతున్నాయి. 3 వారాల్లోనే ఆ ప్రాంతానికి వెళ్లాల్సిన 2,500 విమానాలను రద్దు చేయాల్సి వచ్చిందని క్యాంప్‌బెల్ తెలిపారు. విమానాశ్రయాలు లేదా గగనతలాలు మూసివేయడంతో, భద్రతను కూడా దృష్టిలో పెట్టుకుని ఈ రోజుకు కూడా సాధారణ పశ్చిమాసియా షెడ్యూల్‌లో 30% మాత్రమే నడుపుతున్నామన్నారు.

**మాపై ప్రభావం లేదు: ఎల్ అండ్ టీ**

పశ్చిమాసియా యుద్ధం తమ వ్యాపారంపై పెద్దగా ప్రభావాన్ని చూపలేదని ఎల్ అండ్ టీ పేర్కొంది. సుమారు 95 శాతం ప్రాజెక్టులు యథావిధిగా పని చేస్తున్నాయని కంపెనీ డిప్యూటీ ఎండీ సుబ్రమణియన్ శర్మ వెల్లడించారు. సరఫరా వ్యవస్థలో ఆందోళనలు ఉన్నాయని తెలిపారు. కమొడిటీ ధరల భారంతో దిగుమతి బిల్లు అధికమవుతున్నా, ప్రభుత్వం మూలధన వ్యయాలను కొనసాగించే అవకాశం ఉందని పేర్కొన్నారు. స్వల్పకాలానికి ద్రవ్యలోటు పెరిగినా సరే అవసరమైతే ఎక్కువగా రుణాలు తీసుకోవడానికి ప్రభుత్వం వెనకాడకపోవచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు.

**సగం సామర్థ్యంతోనే యూరియా ప్లాంట్లు**

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న నేపథ్యంలో, హర్మూజ్ జలసంధి మార్గంలో ఎల్ఎన్‌జీ సరఫరాకు అంతరాయం ఏర్పడటంతో, మన దేశంలోని యూరియా ప్లాంట్లు సగం సామర్థ్యంతో నడుస్తున్నాయని పరిశ్రమ వర్గాలు తెలిపాయి.




## ఓఎఫ్ఎస్ మార్గంలో ఐడీబీఐ బ్యాంక్ వాటా విక్రయం!

దిల్లీ: ఎల్ఐసీ నియంత్రణలోని ఐడీబీఐ బ్యాంక్‌లో కొంత వాటాను ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్)లో విక్రయించడం ద్వారా పబ్లిక్ షేర్ హోల్డింగ్ పెంచాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ఐడీబీఐ బ్యాంక్‌లో పబ్లిక్ వాటా 5.29 శాతం మాత్రమే ఉంది. మిగతా షేర్లలో ఎల్ఐసీ వద్ద 49.24 శాతం, ప్రభుత్వం వద్ద 45.48 శాతం వాటాలున్నాయి. ఈ నెల ప్రారంభంలో ప్రభుత్వం, ఎల్ఐసీ కలిసి తమ వద్ద ఉన్న వాటాల్లో 60.72 శాతాన్ని విక్రయించేందుకు ఆర్థిక బిడ్లను ఆహ్వానించాయి. అయితే ఇద్దరు కొనుగోలుదార్ల నుంచి వచ్చిన బిడ్లు రిజర్వ్ ధర కంటే తక్కువగా ఉండటంతో విక్రయ ప్రతిపాదనను రద్దు చేశాయి. ఫ్రీ-ఫ్లోట్ మార్కెట్ తక్కువగా ఉండటంతో బ్యాంక్ సరైన మార్కెట్ విలువ బయటకు రావడం లేదని, ప్రస్తుతం ఉన్న 5.29 శాతం పబ్లిక్ వాటాను 10 లేదా 15 శాతానికి పెంచడం ద్వారా కచ్చితమైన షేరు విలువను వెలికి తీయొచ్చని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. రద్దు చేసిన విక్రయ ప్రతిపాదన ప్రకారం.. ప్రభుత్వం, ఎల్ఐసీ తమ వద్ద ఉన్న 30.48 శాతం, 30.24 శాతం వాటాలను తగ్గించుకోవాలని భావించాయి. దీంతో ఓఎఫ్ఎస్ అవకాశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

## నగదు ₹10 లక్షలు దాటితే PAN..
# ఏప్రిల్ 1 నుంచి కొత్త పరిమితులు



ఆర్థిక లావాదేవీల్లో నిత్యం ఉపయోగించే శాశ్వత గుర్తింపు సంఖ్య (PAN)కు సంబంధించి కేంద్రం కొన్ని మార్పులు చేపట్టింది. లావాదేవీ పరిమితులను గణనీయంగా పెంచింది. కొత్త ఆదాయపు పన్ను చట్టం2025 అమలులో భాగంగా కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) ఆదాయపు పన్ను నిబంధనలు2026ను నోటిఫై చేసింది. ఇందులో భాగంగా పాన్‌కు సంబంధించిన లావాదేవీ పరిమితులను సవరించింది. ఏప్రిల్ 1 నుంచి ఈ మార్పులు అమల్లోకి రానున్నాయి. ఒక ఆర్థిక సంవత్సరంలో ఖాతాలో రూ.10 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ నగదు ఒకేసారి లేదా విడతల వారీగా జమ చేసినా, ఉపసంహరించుకున్నా పాన్ వివరాలు ఇకపై ఇవ్వాల్సి ఉంటుంది. ఒకటే బ్యాంకు లేదా వేర్వేరు బ్యాంకుల్లో జరిగినా ఈ నిబంధన వర్తిస్తుంది. ప్రస్తుతం ఒక రోజులో రూ.50 వేలు దాటితేనే పాన్ అడుగుతున్నారు. ఇళ్లు, స్థలాల కొనుగోలు, అమ్మకం, బహుమతి లేదా ఉమ్మడి డెవలప్‌మెంట్ ఒప్పందాల విషయంలో లావాదేవీ విలువ రూ.20లక్షలు దాటితే ఇకపై పాన్ తప్పనిసరి. ప్రస్తుతం ఈ పరిమితి రూ.10 లక్షలుగా ఉంది. స్థిరాస్తి ధరలు భారీగా పెరిగిన నేపథ్యంలో ఈ పరిమితిని రెట్టింపు చేయడం గమనార్హం. ద్విచక్ర వాహనం సహా ఏ మోటారు వాహనమైనా, దాని ధర రూ.5 లక్షలు మించితే కొనుగోలుదారుడు పాన్ సమర్పించాల్సి ఉంటుంది. పాత చట్టంలో ద్విచక్ర వాహనాలకు ఈ నిబంధన లేదు. కార్లకు, ఇతర మోటారు వాహనాలకు ధరతో సంబంధం లేకుండా పాన్ సమర్పించాల్సి వచ్చేది. కొత్తగా రూ.5 లక్షల పరిమితిని తీసుకొచ్చారు.

హోటళ్లు లేదా రెస్టారెంట్ల బిల్లులు, కన్వెన్షన్ సెంటర్లు, ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థలకు చేసే చెల్లింపులు రూ.లక్ష దాటితే ఇకపై పాన్ సమర్పించాలి. ప్రస్తుతం హోటల్, రెస్టారంట్ బిల్లు రూ.50 వేలు దాటితే పాన్ ఇవ్వాల్సి వస్తోంది. ఈ మొత్తాన్ని రెట్టింపు చేశారు. ప్రస్తుతం బీమా పాలసీ కొనుగోలు సమయంలో వార్షిక ప్రీమియం రూ.50వేలు దాటితేనే పాన్ అడుగుతున్నారు. ఇకపై ప్రతి పాలసీకి పాన్ సమర్పించడం తప్పనిసరి.



## అమెజాన్ నుంచి ఏఐ స్మార్ట్ ఫోన్

సొంతంగా ఏఐ (కృత్రిమమేధ) స్మార్ట్‌ఫోన్‌ను ఆవిష్కరించేందుకు ఇకామర్స్ దిగ్గజం అమెజాన్ సన్నాహాలు చేస్తోంది. వాయిస్ అసిస్టెంట్ అలెక్సాతో పాటు అభివృద్ధి చేసిన అమెజాన్ సర్వీసెస్‌తో అనుసంధానం అయ్యేలా ఈ ఫోన్ ఉంటుందని సమాచారం. ఇది సంప్రదాయ స్మార్ట్‌ఫోన్ లాగా పనిచేస్తుందని.. దీంతోపాటు ఏఐ సేవలూ అందిస్తుందని చెబుతున్నారు. అమెజాన్ యాప్‌పై మరింత సులభంగా కొనుగోళ్లు చేసేందుకు, ప్రైమ్‌లో వీడియోలు చూసేందుకు, అమెజాన్ మ్యూజిక్‌లో సంగీతం ఆలకించేందుకు, ఆహార డెలివరీ సేవలు పొందేందుకు ఉపయోగపడేలా ఈ స్మార్ట్‌ఫోన్‌ను తీర్చిదిద్దాలన్నది అమెజాన్ ప్రణాళిక. ఈ ఫోన్ ధర ఎంత ఉండొచ్చు, ఎప్పుడు విపణిలోకి రావచ్చు, ప్రాజెక్టు ఆర్థిక వివరాల వంటివీ తెలియరాలేదు. ఒకవేళ అనుకున్నట్లు రాకపోతే, ఈ ప్రాజెక్టును పక్కనపడేసే వీలూ ఉందని తెలిసింది.

## జేపీ అసోసియేట్స్ కొనుగోలుకు అదానీ



దిల్లీ: జై ప్రకాశ్ అసోసియేట్స్ (జేపీ అసోసియేట్స్)ను రూ.14,535 కోట్లకు కొనుగోలు చేయడానికి అదానీ గ్రూప్ సమర్పించిన బిడ్‌కు ఎన్‌సీఎల్‌టీ అనుమతి ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ నేషనల్ కంపెనీ లా అప్పిలేట్ ట్రైబ్యునల్ (ఎన్‌సీఎల్ఏటీ)ను అనిల్ అగర్వాల్ నేతృత్వంలోని వేదాంతా గ్రూప్ ఆశ్రయించింది. దివాలా ప్రక్రియ ద్వారా జేపీ అసోసియేట్స్‌ను కొనుగోలు చేసే రేసులో వేదాంతా గ్రూప్ ఉంది. అయితే గత ఏడాది నవంబరులో అదానీ ఎంటర్‌ప్రైజెస్ సమర్పించిన పరిష్కార ప్రణాళిక లేదా బిడ్‌ను రుణదాతలు ఆమోదించారు. ఈ నెల 17న అదానీ ఎంటర్‌ప్రైజెస్ రూ.14,535 కోట్ల బిడ్‌ను ఎన్‌సీఎల్‌టీ అలహాబాద్ బెంచ్ ఆమోదించింది. దీంతో ఎన్‌సీఎల్‌టీ ఆదేశాలపై ఎన్‌సీఎల్ఏటీలో వేదాంతా అప్పీల్ దాఖలు చేసింది. ఈ అంశంపై సోమవారం ఛైర్‌పర్సన్ జస్టిస్ అశోక్ భూషణ్, సభ్యుడు (సాంకేతిక) బరుణ్ మిత్రాలతో కూడిన ఇద్దరు సభ్యుల ధర్మాసనం ముందు విచారణ జరగనుంది.

# ఏఐలో భారత సంస్థల జోరు



దిల్లీ: కృత్రిమ మేధ (ఏఐ)ను అందిపుచ్చుకోవడంలో దేశీయ సంస్థలు దూసుకెళ్తున్నాయి. అంతర్జాతీయ కంపెనీలతో పోలిస్తే మన సంస్థలు ముందంజలో ఉన్నాయని, వచ్చే ఏడాది చాలా కంపెనీలు తమ ఏఐ వ్యయాలను పెంచుకోవాలని భావిస్తున్నాయని డెలాయిట్ నివేదిక పేర్కొంది. అయితే ఈ వేగవంతమైన విస్తరణ వల్ల సామర్థ్యాల్లో వ్యత్యాసాలు వస్తున్నాయి. ప్రపంచ సగటుతో పోలిస్తే మన దేశంలో స్పెషలిస్ట్ ఏఐ నైపుణ్యాలు తక్కువ స్థాయిలో ఉన్నాయని నివేదిక తెలిపింది. 'స్టేట్ ఆఫ్ ఏఐ ఇన్ ది ఎంటర్‌ప్రైజ్' నివేదిక ప్రకారం.. కీలక కార్యకలాపాల్లో భారీ స్థాయి ఏఐ వినియోగం, అంతర్జాతీయ సంస్థల కంటే భారత సంస్థల్లో ఎక్కువగా ఉంది. డెలాయిట్ గ్లోబల్ స్టేట్ ఆఫ్ ఏఐ ఇన్ ది ఎంటర్‌ప్రైజ్ సర్వేలో భారత ఏఐ ఇన్‌సైట్స్ భాగంగా ఉంది. మన ఎడిషన్‌లో 200 మందికి పైగా వ్యాపార, టెక్నాలజీ ప్రముఖుల నుంచి అభిప్రాయాలను తీసుకున్నారు.

ఉత్పత్తి అభివృద్ధి (62%), వ్యూహాలు- కార్యకలాపాలు (56%), మార్కెటింగ్, విక్రయాలు (55%), సరఫరా వ్యవస్థ (48%) వంటి రంగాల్లో ఏఐ వినియోగం ఎక్కువగా ఉంది. మన దేశంలో దాదాపు 40 శాతం సంస్థలు ఏఐను విస్తృతంగా వినియోగిస్తున్నాయి. ప్రపంచ సగటు (28%) కంటే ఇది చాలా ఎక్కువ. ఏఐని మన సంస్థలు ప్రయోగాత్మకంగానే వాడటం లేదని, స్వల్పకాలిక ఉత్పాదక, వ్యాపార ఫలితాలను మెరుగుపరుచుకోవడానికి ఏఐని ఎక్కువగా వినియోగించడాన్ని ఇది సూచిస్తోందని డెలాయిట్ స్పష్టం చేసింది.

వచ్చే ఏడాది ఏఐ బడ్జెట్‌ను పెంచాలని 94% దేశీయ సంస్థలు భావిస్తున్నాయి. ఏఐ వల్ల తమ ఉత్పాదకత పెరుగుతుందని 97% సంస్థలు ఆశిస్తున్నాయి.

ప్రధాన సవాళ్లు: భారత్‌లో కేవలం 0-4% సంస్థల వద్ద మాత్రమే అత్యున్నత స్థాయి ఏఐ నైపుణ్యాలు ఉన్నాయి. ప్రపంచ సగటు 2-8 శాతంతో పోలిస్తే ఇది తక్కువే. ఏఐ అమలుకు ప్రధాన అడ్డంకులుగా నియంత్రణ, నిబంధనలు (39%), సంస్థాగత మార్పుల పట్ల వ్యతిరేకత (34%) ఉన్నాయి.

ఖర్చు (12%), మౌలిక సదుపాయాలు (5%) పరిమితుల వల్ల పెద్దగా ఒత్తిడి లేదని సంస్థలు చెబుతున్నాయి. పాలనపరమైన సంసిద్ధత, ఆపరేటింగ్ మోడల్ మార్పు వంటివి తక్షణ అడ్డంకులుగా కనిపిస్తున్నాయి. ఈ అడ్డంకులు ఉన్నప్పటికీ, ఏఐ వల్ల మంచి ప్రయోజనమే దక్కుతుందని మన కంపెనీలు ఆశిస్తున్నాయి. ఏఐతో ఉత్పాదకత పెరుగుతుందని 97% మంది అంటున్నారు.

భారత కంపెనీలు కేవలం టెక్నాలజీని పొందడంపైనే కాకుండా, అంతర్గత నైపుణ్యాలను పెంచుకోవడం, బలమైన పాలనను ఏర్పాటు చేయడం, కొత్త పని విధానాలకు అనుగుణంగా ఉద్యోగులను మార్చడంపై దృష్టి పెట్టాలని డెలాయిట్ ఇండియా పార్టనర్ ఎస్.అంజనీ కుమార్ పేర్కొన్నారు.

# ఆదిత్య ధర్ నీకు సెల్యూట్ ..కంగనా రనౌత్




చిత్రపరిశ్రమలోకి రావాలనే ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు ఆదిత్యధర్ అంటూ ఆయనపై ప్రశంసల వర్షం కురిపించింది ప్రముఖ కథానాయిక కంగనా. 'ధురంధర్ ది రివెంజ్' చిత్రాన్ని దర్శకుడు ఆదిత్యధర్ తీర్చిదిద్దిన తీరుకి ఆమెకు ఎంతగానో నచ్చిందంటూ ఇన్‌స్టా స్టోరీలో తన అభిప్రాయాల్ని పంచుకుంది. ''ధురంధర్' విజయంలో గొప్ప విషయం ఏమిటంటే ఆదిత్య ధర్ ఒక సూపర్ స్టార్ దర్శకుడిగా మంచి పేరు సంపాదించుకున్నారు. హాలీవుడ్ స్టార్ దర్శకులు ఎల్లప్పుడూ నటుల కంటే గొప్పవారు. కానీ, మనం మన చిత్రనిర్మాతలకు ఎప్పుడూ తగినంత గౌరవం, గుర్తింపు ఇవ్వము. వాళ్లు ఎంత కష్టపడినా తక్కువ జీతాలే పొందుతారు. అంతేకాదు సూపర్ స్టార్ల చేత వేధింపులకు కూడా గురవుతారు. దాని ఫలితంగానే ఇండస్ట్రీలో నిర్మాతగానో, సినిమాటోగ్రాఫర్‌గానో మరే ఇతర సాంకేతిక నిపుణుడిగానో కావాలని కలలు కనే ఏ యువకుణ్ని (ఇన్ సైడర్, అవుట్ సైడర్) నేను కలవలేదు. ప్రతి ఒక్కరూ తాము ప్రతిభావంతులమని చెప్పుకుంటారు. కానీ, వారు కేవలం నటులు కావాలని మాత్రమే కోరుకుంటారు. ఇప్పుడు ఇక్కడ హీరోల కన్నా ఎక్కువగా వెలిగిపోతున్న ఒక సూపర్ స్టార్ దర్శకనిర్మాత ఉన్నారు. ఈరోజు ఎంతోమంది యువత ఆయన రూపొందించిన కథను చూస్తున్నారు. వారు ఆయనలా అవ్వాలని ఆకాంక్షించి చిత్రపరిశ్రమను మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తారు!! సెల్యూట్ ఆదిత్య ధర్'' అని ఆ పోస్ట్‌లో రాసింది కంగనా.

# ఒకరిది డ్రీమ్..ఒకరిది కెరీర్

## ఆసక్తికరంగా శర్వా బైకర్ ట్రైలర్..



టాలీవుడ్ ఇండస్ట్రీలో యంగ్ హీరోగా కొనసాగుతూ కెరియర్ పరంగా ఎంతో బిజీగా ఉన్న వారిలో నటుడు శర్వానంద్ ఒకరు. ఈ ఏడాది సంక్రాంతి పండుగ సందర్భంగా నారీ నారీ నడుమ మురారి అనే సినిమా ద్వారా ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఈ సినిమా ఎంతో అద్భుతమైన విజయాన్ని అందుకుంది. అయితే త్వరలోనే ఈయన మరో సినిమా ద్వారా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఏప్రిల్ మూడో తేదీ శర్వానంద్ బైకర్ అనే సినిమా ద్వారా ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఈ సినిమా విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో తాజాగా ట్రైలర్ విడుదల చేశారు. ప్రస్తుతం ఈ ట్రైలర్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఇప్పటివరకు శర్వానంద్ నటించని జానర్ లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.

**--శర్వానంద్ తండ్రి పాత్రలో రాజశేఖర్..** తాజాగా విడుదల చేసిన ట్రైలర్ సినిమా పట్ల భారీగా అంచనాలను పెంచేసిందే. రేసింగ్ అంటే ఎంతో ఇష్టమైనటువంటి ఒక వ్యక్తి తన లక్ష్యాన్ని చేరుకోవడం కోసం ఎలా కష్టపడ్డారనేది ఈ ట్రైలర్ లో చూపించారు. ఇక ఈ సినిమాలో శర్వానంద్ తండ్రి పాత్రలో సీనియర్ నటుడు రాజశేఖర్ నటించిన సంగతి తెలిసిందే. ఇక తండ్రి కొడుకులుగా వీరిద్దరి మధ్య వచ్చే సన్నివేశాలు, డైలాగులు అద్భుతంగా ఉండబోతున్నాయని ట్రైలర్ చూస్తేనే స్పష్టమవుతుంది. చిన్నప్పటినుంచి రేసింగ్ లో తన కొడుకుకు శిక్షణ ఇస్తూ తన లక్ష్యాన్ని చేరుకోవడంలో తండ్రి పాత్ర కీలకంగా ఉండబోతుందని తెలుస్తుంది.

**--బైకర్ అంటే స్పీడ్ కాదు.. రెస్పెక్ట్**...ఇక ట్రైలర్ లో నువ్వు అందరికంటే ముందు రాలేదు అందరూ నీకంటే వెనుక వచ్చారు. రెండింటికి చాలా తేడా ఉంది. ఒకరిది కెరియర్ మరొకరిది కల, బైకర్ అంటే స్పీడ్ కాదు.. రెస్పెక్ట్ అంటూ చివరిలో వచ్చే డైలాగ్ సినిమా ఏ స్థాయిలో ఉండబోతుందనేది తెలుస్తుంది. ఇలా సినిమా నుంచి విడుదల చేసిన ట్రైలర్ వీడియో సినిమాపై భారీగా అంచనాలను పెంచేసింది. ఇప్పటివరకు తెలుగు చిత్ర పరిశ్రమలో ఎన్నో రకాల స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ లో సినిమాలు వచ్చాయి కానీ రేసింగ్ నేపథ్యంలో ఇప్పటివరకు ఎలాంటి సినిమాలు ప్రేక్షకుల ముందుకు రాలేదు.

# కొందరు రాజులు ఎప్పటికీ మరణించరు!




'శంబాల' విజయంతో తెలుగు ప్రేక్షకుల్ని మెప్పించారు దర్శకుడు యుగంధర్ ముని. దీన్ని మహిధర్ రెడ్డి, రాజశేఖర్ అన్నభీమోజు నిర్మించిన సంగతి తెలిసిందే. ఇప్పుడిదే కాంబోలో మరో సోషియో ఫాంటసీ సినిమా పట్టాలెక్కనుంది. సందీప్ కిషన్ హీరోగా నటిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని శనివారం అధికారికంగా ప్రకటించారు. ఈ మేరకు ఓ కాన్సెప్ట్ పోస్టర్‌ను విడుదల చేశారు. యుద్ధభూమిలో ఓ సింహం, తోడేలు పోరుకు సిద్ధమవుతున్నట్లు చూపించడం.. ఆ రెండింటి మధ్య ఓ పురాతన ఖడ్గం ప్రకాశిస్తూ కనిపించడం ఆసక్తి రేకెత్తించేలా ఉంది. ''కొన్ని యుద్ధాలు ఎప్పటికీ ముగియవు. కొంతమంది రాజులు ఎప్పటికీ మరణించరు'' అంటూ ఆ పోస్టర్‌కి జోడించిన వ్యాఖ్య సినిమాపై అంచనాలు పెంచేలా ఉంది. ''ప్రేక్షకుల్ని సరికొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లే సోషియో ఫాంటసీ థ్రిల్లర్ ఇది. సందీప్ కెరీర్‌లోనే అత్యంత ఖరీదైన చిత్రంగా నిలవనుంది. ఆగస్టు నుంచి రెగ్యులర్ చిత్రీకరణ ప్రారంభమవుతుంది'' అని నిర్మాతలు ప్రకటించారు. ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాల్ని త్వరలో వెల్లడిస్తామన్నారు.

# దూసుకుపోతున్న 'ధురంధర్ 2'

## మూడు రోజులు.. రూ.500 కోట్లు.. వాటి సరసన 'ధురంధర్ 2'

'ధురంధర్ 2' కలెక్షన్ల విషయంలో దూసుకుపోతోంది. మూడు రోజుల్లోనే ప్రపంచ వ్యాప్తంగా రూ.500+ కోట్లు రాబట్టినట్లు ట్రేడ్ వర్గాలు పేర్కొన్నాయి. భారతీయ సినీ చరిత్రలో అతి తక్కువ సమయంలో ఈ స్థాయి వసూళ్లు చేసిన 'బాహుబలి 2', 'పుష్ప 2' సరసన తాజాగా ఇది చేరింది. మూడు సినిమాలూ సీక్వెల్స్ కావడం విశేషం. హిందీతోపాటు ఇతర భాషల్లోనూ ఈ నెల 19నే విడుదల చేయాలని చిత్ర బృందం ప్లాన్ చేసినా.. సాంకేతిక సమస్యల కారణంగా ఆయా షోలు రద్దయిన సంగతి తెలిసిందే. శనివారం నుంచి తెలుగులోనూ ప్రదర్శితమవుతోంది. అంటే రెండు రోజుల్లో (గురు, శుక్ర) కేవలం హిందీలోనే ప్రదర్శితమై.. రూ.330 కోట్లు (ప్రీమియర్స్ సహా) బిజినెస్ చేయడం రికార్డు. ఇప్పటి వరకూ అత్యధిక వసూళ్లు రాబట్టిన భారతీయ చిత్రాల జాబితాలో 'ధురంధర్'ది నాలుగో స్థానం. కేవలం హిందీలోనే ప్రదర్శితమై రూ.1350+ కోట్లు రాబట్టిందీ చిత్రం. ఇప్పుడు సీక్వెల్‌కు తెలుగు, తమిళం, మలయాళం యాడ్ కావడం కలిసొచ్చే అంశం. 'ధురంధర్ 2'పై ప్రేక్షకుల్లో ఉన్న క్రేజ్ దృష్ట్యా.. 'ధురంధర్' రికార్డును తక్కువ రోజుల్లోనే సునాయాసంగా అధిగమిస్తుందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. రణ్‌వీర్ సింగ్ హీరోగా ఆదిత్యధర్ తెరకెక్కించిన ఈ సినిమాకు సినీ ప్రముఖులు సైతం ఫిదా అయిన సంగతి తెలిసిందే. టాలీవుడ్ స్టార్ హీరోలే కాకుండా రాజమౌళి, శంకర్‌లాంటి అగ్ర దర్శకులూ ఈ చిత్రంపై ప్రశంసలు కురిపించారు. మరోవైపు ఆదిత్యధర్ దంపతులను ఆదివారం దర్శకుడు రాంగోపాల్ వర్మ కలిశారు. ఆయనతో కలిసి దిగిన ఫొటోను అభిమానులతో పంచుకున్నారు.

సైనిక దళాలు, ఇంటెలిజెన్స్ ఏజెన్సీల పట్ల గౌరవం ఉన్న వారు తప్పక చూడాల్సిన సినిమాలు అంటూ 'ధురంధర్ 1', 'ధురంధర్ 2'ను ప్రస్తావించారు రేణూ దేశాయ్. తాజాగా 'ధురంధర్ 2'ను చూసిన ఆమె ఈ మేరకు పోస్టు పెట్టారు.



## ధురంధర్ దూకుడు.. వసూళ్లలో రికార్డుల వేట

రణ్‌వీర్ సింగ్ కథానాయకుడిగా ఆదిత్యధర్ స్వీయ దర్శకత్వంలో నిర్మించిన 'ధురంధర్ 2: ది రివెంజ్' సూపర్‌హిట్ టాక్ తెచ్చుకొని దూసుకుపోతుంది. అందులో రణ్‌వీర్ నటనకు సాధారణ ప్రేక్షకులతోపాటు చిత్ర పరిశ్రమ నుంచీ ప్రశంసల వర్షం కురుస్తుంది. ఊహించినట్లుగానే వసూళ్ల పరంగా సరికొత్త రికార్డులు సృష్టించే దిశగా పరుగులు పెడుతోంది. ఓపెనింగ్ వీకెండ్‌లో అత్యధిక వసూళ్లు సాధించిన (రూ.354 కోట్లు) 'పుష్ప 2' రికార్డును తిరగరాసేందుకు అడుగు దూరంలో నిలిచింది. ఇది పెయిడ్ ప్రీమియర్స్‌తో కలిపి ఇప్పటిదాకా రూ.330కోట్లు వసూలు చేసినట్లు ట్రేడ్ వర్గాలు అంచనా వేశాయి. శనివారం నుంచి తెలుగు, తమిళ, మలయాళ వెర్షన్లు కూడా అందుబాటులోకి రావడంతో 'పుష్ప 2' రికార్డును దాటడం ఈ చిత్రానికి నల్లేరుపై నడకేనని సినీ విశ్లేషకులు అభిప్రాయ పడ్డారు. అంతేకాదు శనివారం నాటికి ఈ చిత్రం దేశవ్యాప్తంగా 14వేలకు పైగా షోలు ప్రదర్శిస్తున్నారని.. ఈక్రమంలోనే 74.2శాతానికి పైగా ఆక్యుపెన్సీతో థియేటర్లు నిండటం ఓ రికార్డని, చాలా రోజుల తర్వాత బాక్సాఫీస్ కళకళలాడుతోందని ట్రేడ్ వర్గాలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయి.

**4గంటల సినిమా తీయాలంటే చాలా ధైర్యం కావాలి!: రాజమౌళి**

''భావోద్వేగాల పరంగా.. స్కేల్ పరంగా 'ధురంధర్: ది రివెంజ్' తొలి భాగాన్ని మించిపోయింద''న్నారు దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి. 4గంటల నిడివితో సినిమాని తీసి.. విడుదల చేయడం సామాన్యమైన విషయం కాదని.. దానికి చాలా ధైర్యం కావాలని ఆ చిత్ర దర్శకుడు ఆదిత్యధర్‌పై ప్రశంసలు కురిపించారు. ఇటీవలే ఈ చిత్రాన్ని వీక్షించిన రాజమౌళి.. చిత్ర బృందాన్ని అభినందిస్తూ తన అభిప్రాయాన్ని సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. ''ధురంధర్ 1' నాకు చాలా ఇష్టం. కానీ, 'ధురంధర్ 2' స్కేల్, సోల్ పరంగా తొలి భాగాన్ని మించిపోయింది. సినిమా రచన, నటీనటుల ఎంపిక, సాంకేతికత, సంగీతం, వరల్డ్ డిజైన్, దర్శకత్వం.. అన్నీ అద్భుతం. కథలో వచ్చే ట్విస్ట్‌లు ఉత్కంఠను పెంచుతూనే మనసుని హత్తుకునేలా ఉన్నాయి. ఆదిత్యధర్ మీరు అద్భుతాన్ని సృష్టించారు. 4గంటల నిడివితో ఇలాంటి చిత్రం తీయాలంటే గట్స్ ఉండాలి. చివరి ఫ్రేమ్ వరకు ప్రేక్షకులు అలా సీట్లలోనే కూర్చుండిపోయేలా చేశారు. జస్కిరాత్ సింగ్, హమ్జా అలీ మజారిగా రెండు పాత్రల్లోనూ అద్భుతమైన నటనతో రణ్‌వీర్ సింగ్ మంత్రముగ్ధుల్ని చేశాడు. షెడ్డులో బంధించిన సోదరిని కలిసే సమయంలో ఆయన నటన మాస్టర్ క్లాస్. సినిమా ఆరంభం నుంచి పతాక సన్నివేశం వరకు రణ్‌వీర్ నటన హృదయాల్ని మెలిపెట్టేలా ఉంది. దేశ నిస్సహాయతను, అసహనాన్ని మాధవన్ ఎంత అద్భుతంగా పండించారంటే.. మీ విజయాన్ని మా సొంత విజయంగా భావించాం'' అని తన పోస్ట్‌లో చిత్ర బృందాన్ని అభినందించారు రాజమౌళి. ఇక ఇప్పటికే ఈ సినిమా వీక్షించిన రామ్‌చరణ్, మహేశ్‌బాబు, విజయ్ దేవరకొండ, రవితేజ తదితర హీరోలంతా 'ధురంధర్ 2'పై ప్రశంసలు కురిపిస్తూ నెట్టింట పోస్ట్‌లు పెట్టారు. ప్రముఖ దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ ఈ సినిమా ఇండియన్ సినిమాకి రీసెట్ బటన్ అని అభివర్ణించారు. ఇకపై ప్రతి ఫిల్మ్ మేకర్ 'ధురంధర్ 2'ని బెంచ్ మార్క్‌గా పెట్టుకుని సినిమాలు తీయకపోతే ఆ దావాగ్నిలో కాలిపోతారని పేర్కొన్నారు.

# 'ఇరుముడి' కోసం రీమిక్స్ పాట?




రవితేజ కథానాయకుడిగా శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'ఇరుముడి'. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. ప్రియా భవానీ శంకర్ కథానాయిక. సాయికుమార్, బేబీ నక్షత్ర, అజయ్ ఘోష్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమాలో రవితేజ అయ్యప్ప స్వామి భక్తుడిగా కనిపించనున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే దీనికోసం ఎంతో ప్రాచుర్యం పొందిన అయ్యప్ప గీతం ''ఎక్కినాడు పల్లకి''ని రీమిక్స్ చేయనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. తాజాగా ఈ అంశంపై సంగీత దర్శకుడు జీవీ ప్రకాశ్ కుమార్ స్పందించారు. ఆ పాటను రీమిక్స్ చేయమని ప్రేక్షకులు, అభిమానుల నుంచి డిమాండ్ వస్తున్న మాట వాస్తవమని.. దర్శక నిర్మాతలు తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉందని తెలియజేశారు. మరి త్వరలోనే దీనిపై స్పష్టత వస్తుందేమో చూడాలి. తండ్రీకూతురు అనుబంధాలతో ముడిపడిన ఎమోషన్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ఇది. ఈ ఏడాది ఆఖర్లో తెరపైకి రానుంది. ఈ చిత్రానికి కూర్పు: ప్రవీణ్ పూడి, ఛాయాగ్రహణం: విష్ణు శర్మ.

# 'కరుప్పు' విజయ్‌తోనే చేయాల్సింది.. కానీ: ఆర్జే బాలాజీ




కోలీవుడ్ నటుడు ఆర్జే బాలాజీ 'మూకుతి అమ్మన్' (అమ్మోరు తల్లి) సినిమాతో దర్శకుడిగానూ మెప్పించారు. ఆయన దర్శకత్వంలో తెరకెక్కుతున్న కొత్త చిత్రం 'కరుప్పు' . సూర్య హీరోగా నటిస్తున్న ఈ మూవీ మే 14న విడుదల కానుంది. విజయ్ తో ఈ చిత్రాన్ని తెరకెక్కించాలనుకున్నా సాధ్యపడలేదని బాలాజీ ఓ ఇంటర్వ్యూలో తెలిపారు.''2023లో ఈ సినిమా కథ రాయడం ప్రారంభించా. రాస్తున్న కొద్దీ విస్తృతి పెరిగింది. దీంతో స్టార్ హీరో అయితేనే బాగుంటుందని అనుకున్నా. విజయ్‌ను కలిసి.. స్క్రిప్ట్ వినిపించా. షూటింగ్ వెంటనే ప్రారంభించగలవా? అని అడిగారు. నేనేమో కొంత సమయం కావాలని చెప్పా. ఆ తర్వాత ఆయన రాజకీయాల్లోకి వెళ్లడంతో.. ఇందులో నటించలేకపోయారు. సూర్యను ఎంపిక చేశాక.. ఆయనకు తగ్గట్లు హీరో పాత్రలో కొన్ని మార్పులు చేశా'' అని తెలిపారు. 'మూకుతి అమ్మన్ 2'కు సీక్వెల్‌గా 'కరుప్పు' తెరకెక్కుతుందంటూ వచ్చిన రూమర్లపై దర్శకుడు స్పందించారు. ''ఆ సినిమాకు సీక్వెల్ చేయాలన్న ఉద్దేశం నాకు లేదు. కానీ, నిర్మాతలకు చేయాలని ఉండేది. అందుకే సుందర్.సి దర్శకత్వంలో దానిని ప్రారంభించారు. 'కరుప్పు' సెపరేట్ మూవీ. దానికీ 'మూకుతి అమ్మన్' కథకు ఎలాంటి సంబంధం లేదు'' అని స్పష్టత ఇచ్చారు.

# సినిమాలకు శ్రీలీల గుడ్ బై..

## షాకింగ్ డెసిషన్ తీసుకున్న నటి..అదే కారణమా?



శ్రీలీల పరిచయం అవసరం లేని పేరు. నటిగా టాలీవుడ్ ఇండస్ట్రీలో కొనసాగుతున్న ఈమె ఇప్పటికీ ఒక డజనుకు పైగా సినిమాలలో నటించి ఎంతో మంచి ఆదరణ సొంతం చేసుకున్నారు. అయితే ఇటీవల కాలంలో శ్రీలీల(Sreeleela) నటించిన సినిమాలన్నీ వరుసగా ఫ్లాప్ అవడంతో ఈమె కెరియర్ ఇబ్బందులలో పడిందనే చెప్పాలి. ఇలా ఏ ఒక్క సినిమా కూడ శ్రీలీలకు కలిసి రాకపోవడంతో ఈమె అభిమానులు కూడా ఎంతో నిరాశ వ్యక్తం చేస్తున్నారు. ఇక ఇటీవల పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా ద్వారా ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఈ సినిమాపై ఎన్నో అంచనాలు పెట్టుకున్న శ్రీలీలకు మరొకసారి కూడా నిరాశ ఎదురయింది.

**--నిరాశపరిచిన ఉస్తాద్ భగత్ సింగ్..** ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా ఎన్నో అంచనాల నడుమ ప్రేక్షకుల ముందుకు వచ్చినప్పటికీ ప్రేక్షకుల అంచనాలను మాత్రం చేరుకోలేకపోయింది దీంతో లీలమ్మకు మరోసారి విమర్శలు తప్పలేదు. అయితే ఇటీవల ఒక ఇంటర్వ్యూ సందర్భంగా ఈమె తన కెరియర్ గురించి అలాగే సోషల్ మీడియాలో వచ్చిన విమర్శల గురించి స్పందిస్తూ చేసిన కామెంట్స్ ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. శ్రీలీల కెరియర్ మొదట్లో తన గురించి వచ్చిన విమర్శలు చూసే చాలా భయం వేసిందని తెలిపారు. ఆ సమయంలో తాను సినిమా ఇండస్ట్రీ వదిలి వెళ్లిపోవాలని నిర్ణయం తీసుకున్నానని వెల్లడించారు.

**--ట్రోల్స్ చూసి భయపడ్డాను..** ఇలా సోషల్ మీడియాలో వచ్చే విమర్శలు చూసి చాలా ఏడ్చాను, భయపడ్డాను, బాధపడ్డాను. అమ్మ దగ్గరకు వెళ్లి ఇదంతా నావల్ల అవుతుందా ? తిరిగి కాలేజీకి వెళ్లిపోనా? అంటూ బాగా ఏడ్చానని శ్రీలీల తెలిపారు. నిజానికి నేను చాలా సెన్సిటివ్ కానీ ఇప్పుడు చాలా ధైర్యం తెచ్చుకున్నానని వాటన్నింటినీ తాను ఎంతో ధైర్యంగా ఎదుర్కోగలుగుతున్నాను అంటూ శ్రీలీల తనపై వచ్చిన విమర్శలు గురించి ఈ సందర్భంగా మాట్లాడుతూ చేసిన కామెంట్స్ ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఇక ఈమెకు తెలుగులో ఒక ధమాకా సినిమా తప్ప మిగిలిన ఏ సినిమా కూడా సరైన సక్సెస్ అందించలేకపోయింది. వరుస సినిమాల ద్వారా ప్రేక్షకుల ముందుకు వస్తున్నప్పటికీ నిరాశ మాత్రమే మిగులుతుంది. ఇలా వరుస డిజాస్టర్ సినిమాలు వచ్చినప్పటికీ ఈమెకు మాత్రం అవకాశాలు కూడా కొదువ లేకుండా ఉన్నాయి.

**--ప్రశ్నార్థకంగా శ్రీలీల కెరియర్..** ప్రస్తుతం శ్రీలీలకు తెలుగులో మాత్రమే కాకుండా, తమిళంలో కూడా కూడా అవకాశాలను అందుకుంటున్న సంగతి తెలిసిందే. ఇటీవల శివ కార్తికేయన్ హీరోగా నటించిన పరాశక్తి సినిమా ద్వారా ప్రేక్షకుల ముందుకు వచ్చి సక్సెస్ అందుకున్న ఈమె ప్రస్తుతం ధనుష్ సినిమాలో నటిస్తున్నారు. ఇలా తమిళ సినిమాలు ,బాలీవుడ్ సినిమాలలో కూడా అవకాశాలను అందుకుంటూ కెరియర్ పరంగా బిజీగా ఉన్నప్పటికీ హిట్లు మాత్రం లేకపోవడంతో ఈమె కెరియర్ ప్రశ్నార్థకంగా మిగిలిందనే చెప్పాలి.

# అంతర్జాతీయ టీ20ల్లో అమేలియా కెర్ ప్రపంచ రికార్డు




న్యూజిలాండ్ మహిళా క్రికెటర్ అమేలియా కెర్ ప్రపంచ రికార్డు సృష్టించింది. అంతర్జాతీయ క్రికెట్‌లో పురుషుల, మహిళల విభాగంలో మరెవరికీ సాధ్యం కాని ఘనతను ఆమె సాధించింది. వరుసగా 10 అంతర్జాతీయ టీ20 మ్యాచుల్లో 30+ స్కోరు చేసిన ఏకైక క్రికెటర్‌గా నిలిచింది. తాజాగా దక్షిణాఫ్రికాతో పోట్టి సిరీస్‌లోనూ ఆమె జోరు కొనసాగుతోంది. ఈ మ్యాచ్‌లో కెర్ 29 బంతుల్లో 31 పరుగులు చేసింది. బౌలింగ్‌లోనూ ఒక వికెట్ తో మెరిసి.. కివీస్ విజయంలో కీలక పాత్ర పోషించింది. దీంతో ఐదు టీ20ల సిరీస్‌లో న్యూజిలాండ్ 31 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.

**--ఆ ఇద్దరిని అధిగమించి..**

పాతికేళ్ల అమేలియా కెర్ వరుసగా 10 ఇన్నింగ్స్‌ల్లోనూ 30 అంతకంటే ఎక్కువ స్కోరు చేయడం గమనార్హం. అంతకుముందు ఈ రికార్డు శ్రీలంక ప్లేయర్ చమరి, రొమానియాకు చెందిన రెబెక్కా బ్లేక్ పేరిట ఉండేది. వీరిద్దరూ తొమ్మిదిసార్లు చొప్పున ఇలాంటి ఫీట్ సాధించారు. ఇప్పుడు కెర్ ఆ రికార్డును తన ఖాతాలో వేసుకుంది. గత పది మ్యాచుల్లో ఆమె 554 పరుగులు చేసింది. ఇందులో ఒక సెంచరీ కూడా ఉంది.

**--ఎవరిపై ఎన్ని చేసిందంటే..**

**2024లో దక్షిణాఫ్రికాపై 43 (38 బంతులు)**
**2025లో ఆస్ట్రేలియాపై సిరీస్: 51 (46 బంతులు), 40 (36 బంతులు), 66 (47 బంతులు)**
**2026లో జింబాబ్వేపై 82 (52)**
**2026లో దక్షిణాఫ్రికాపై సిరీస్: 78 (44 బంతులు), 32 (18 బంతులు), 30 (28 బంతులు), 31 (29 బంతులు)**
**బౌలర్‌గానూ ఈ పది మ్యాచుల్లో కెర్ 12 వికెట్లు తీసింది.**

# పీఎస్ఎల్‌కు షాక్ ఇచ్చి.. ఐపీఎల్‌లోకి డాసున్ శనక ఎంట్రీ!




పాకిస్థాన్ సూపర్ లీగ్ నుంచి విదేశీ క్రికెటర్లు ఒక్కొక్కరు వీడుతున్నారు. అక్కడి భద్రతతోపాటు ఆర్థికపరమైన అంశాలతో బయటకొచ్చేస్తున్నట్లు సమాచారం. తాజాగా శ్రీలంక కెప్టెన్ డాసున్ శనక కూడా ఇదే నిర్ణయం తీసుకున్నాడు. దీంతో శనక ఐపీఎల్‌లోకి ఎంట్రీ ఇవ్వనున్నాడు. గత వేలంలో అతడిని ఎవరూ కొనుగోలు చేయలేదు. పీఎస్ఎల్ వేలంలో 75 లక్షల పాకిస్థాన్ రూపాయలు దక్కించుకున్నాడు. అయినా సరే ఆ లీగ్‌ను వదిలి.. రాజస్థాన్ రాయల్స్ జట్టుతో చేరే అవకాశం ఉంది. ''అవును.. మేం శనకతో ఒప్పందం చేసుకొనే దిశగా వెళ్తున్నాం. కొన్ని అంశాలు మాత్రమే మిగిలి ఉన్నాయి. శ్రీలంక క్రికెట్ బోర్డుతో అతడు పేపర్ వర్క్‌ను కంప్లీట్ చేయాల్సి ఉంది. అది ముగియగానే శనకతో అగ్రిమెంట్ చేసుకుంటాం. త్వరలోనే మా జట్టుతో చేరతాడు'' అని రాజస్థాన్ రాయల్స్ అధికారులు పేర్కొన్నారు. ఐపీఎల్ వేలంలో అతడు రూ. 75 లక్షల బేస్ ప్రైస్‌తో వచ్చాడు. ఇప్పుడు అతడికి ఆ మొత్తమే ఇచ్చే అవకాశం ఉంది.

**--ముచ్చటగా మూడో ప్లేయర్..** ఇప్పటికే జింబాబ్వే పేసర్ బ్లెస్సింగ్స్ ముజరబాని కూడా ఇలాగే పీఎస్ఎల్‌ను వీడి.. కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుతో చేరిపోయాడు. ఇప్పుడు డాసున్ శనక రాజస్థాన్‌కు రాబోతున్నాడు. అయితే, గతేడాది దక్షిణాఫ్రికా ఆల్‌రౌండర్ కార్బిన్ బాష్ పీఎస్ఎల్‌ను వదిలి.. ఐపీఎల్ మిడ్ సీజన్‌లోనే ముంబయి జట్టుతో కలిసిపోయాడు. అతడి నుంచే ఈ ట్రెండ్ ప్రారంభమైంది. ప్రస్తుతం ముగ్గురు క్రికెటర్లు ఈ నిర్ణయం తీసుకున్నారు. రాబోయే కాలంలో మరింత మంది బయటకు రావడం ఖాయమని తెలుస్తోంది.

# ఇప్పటికీ నా మాటలకు కట్టుబడి ఉన్నా ...సునీల్ గావస్కర్



ది హండ్రెడ్ లీగ్‌లో పాకిస్థాన్ క్రికెటర్‌ను కొనుగోలు చేసిన సన్‌రైజర్స్ లీడ్స్ యాజమాన్యం సన్ గ్రూప్‌పై క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. అయితే, గత ఛాంపియన్స్ ట్రోఫీ సమయంలో పాక్ కామెంటేటర్లతో కలిసి గావస్కర్ ఓ షోలో పాల్గొన్నాడు. ఇక భారత్ పాక్ మ్యాచ్‌లకూ కామెంటేటర్‌గా వ్యవహరిస్తుంటారు. అప్పుడు మీరు ఎందుకు హాజరయ్యారంటూ తాజాగా ఆయనపై విమర్శల వర్షం కురుస్తోంది. దానికి సన్నీ సమాధానం ఇస్తూనే.. గతంలో తాను చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చేశారు. ''నేను ఐసీసీ, ఏసీసీ కామెంట్రీ ప్యానెల్స్‌లో సభ్యుడిని. ఆ రెండింటి నుంచి వచ్చే రెవెన్యూ అన్ని దేశాలకూ వెళ్తుంది. అలాంటప్పుడు నన్ను మీరు ఎలా ప్రశ్నించగలరు? ఇక ఛాంపియన్స్ ట్రోఫీ సమయంలో పాక్ క్రికెట్ షో 'ది డ్రెస్సింగ్ రూమ్'లో వసీమ్ అక్రమ్, వకార్ యూనిస్‌తో కనిపించడంపైనా వ్యాఖ్యలు చేస్తున్నారు. నేనేమీ ఒక్క రూపాయి తీసుకోలేదు. వారికి చెల్లించలేదు. ఇలాంటప్పుడు పాక్‌కు నేను ప్రత్యక్షంగా ఏమీ ఇవ్వడం లేదు కదా. ఇకపోతే నేను సీపీఎల్, ఐఎల్‌టీ20, ఎస్ఏ20 లీగ్‌లను ఫాలో కావడం లేదు. ఎవరు ఆడుతున్నారో కూడా తెలియదు. ఒకవేళ అందులోనూ భారతీయ సంస్థకు చెందిన ఫ్రాంచైజీలో పాక్ క్రికెటర్లు ఆడుతుంటే.. ఇప్పటికైనా నిలిపేయాలి. పాకిస్థాన్ ఆటగాళ్లకు భారత ఫ్రాంచైజీలు డబ్బులు చెల్లించడం ఆపాలని కోరుతున్నాను'' అని సునీల్ గావస్కర్ తెలిపాడు.

**--అతడికేం సంబంధం..**

''జైషా ఇప్పుడు ఐసీసీ అధ్యక్షుడు. అతడు రాకముందు నుంచే దశాబ్దాలుగా భారత్ పాక్ మ్యాచులు జరుగుతున్నాయి. ఇప్పుడు ఒకే గ్రూప్‌లో ఇరు జట్లు ఉండటంతో ఇదంతా ఆయన వల్లేనన్న వ్యాఖ్యలు అర్థరహితం. కేవలం జై షా మాత్రమే కాదు.. ఐసీసీలోని సభ్యులంతా కలిసి షెడ్యూల్‌ను రూపొందిస్తారు. పీసీబీకి రెవెన్యూను ఐసీసీ, ఏసీసీ ఇస్తుంది'' అని గావస్కర్ వెల్లడించారు.

# మొత్తం మనోళ్లే..

## తొలిసారి ఐపీఎల్‌లో అందరూ భారత కెప్టెన్లే

**పేరుకు ఇండియన్ ప్రిమియర్ లీగ్ అంటాం కానీ.. అందులో విదేశీ ఆటగాళ్ల పాత్ర ఎంత కీలకమో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. తుది జట్టులో ఉండేది నలుగురే అయినా.. విదేశీ క్రికెటర్ల ప్రభావం ఎక్కువే. కెప్టెన్లుగా పలు జట్లను వాళ్లు నడిపించారు కూడా. కానీ 18 సీజన్ల నుంచి ఉన్న ఒరవడికి ఈసారి మాత్రం తెరపడింది. లీగ్‌లో పది జట్లకూ భారత ఆటగాళ్లే సారథ్యం వహించబోతున్నారు. తొలిసారి ఐపీఎల్‌లో ఈ చిత్రాన్ని చూడబోతున్నాం. మరి కెప్టెన్లుగా ఈ పది మంది క్రికెటర్ల చరిత్రేంటి.. ఈసారి వారిపై ఉన్న అంచనాలేంటి.. ఓసారి చూద్దాం పదండి.**




2008లో ఎనిమిది జట్లతో ఐపీఎల్ ఆరంభమైనపుడు ఏడు జట్లను భారత ఆటగాళ్లే నడిపించారు కానీ.. రాజస్థాన్ రాయల్స్ మాత్రం షేన్ వార్న్ సారథ్యంలో బరిలోకి దిగింది. ఈ దివంగత, దిగ్గజ ఆటగాడి సారథ్యంలో రాయల్స్ కప్పు కూడా గెలిచి ఆశ్చర్యపరిచింది. ఆ సీజన్ మధ్యలో డెక్కన్ ఛార్జర్స్ సారథ్యాన్ని వీవీఎస్ లక్ష్మణ్ నుంచి ఆడమ్ గిల్‌క్రిస్ట్ అందుకున్నాడు. తర్వాతి 17 సీజన్లలో విదేశీ కెప్టెన్ లేకుండా ఐపీఎల్ ఎప్పుడూ లేదు. షేన్ వార్న్, షేన్ వాట్సన్‌ల తర్వాత రాజస్థాన్ రాయల్స్ భారత కెప్టెన్ల వైపు మళ్లింది. కానీ డెక్కన్ ఛార్జర్స్ వారసత్వాన్ని కొనసాగిస్తూ.. తర్వాత హైదరాబాద్ ఫ్రాంచైజీని దక్కించుకున్న సన్‌రైజర్స్ హైదరాబాద్ సైతం విదేశీ కెప్టెన్లకే ప్రాధాన్యమిచ్చింది. సంగక్కర, కామెరూన్ వైట్, డారెన్ సామి, డేవిడ్ వార్నర్, కేన్ విలియమ్సన్, మార్‌క్రమ్ జట్టును నడిపించారు. తర్వాత ప్యాట్ కమిన్స్ పగ్గాలు అందుకున్నాడు. గత రెండు సీజన్లలో ఐపీఎల్‌లో ఉన్న ఏకైక విదేశీ కెప్టెన్ కమిన్సే. కానీ ఈసారి గాయం వల్ల అతను ఐపీఎల్ ఆడడంపై అనిశ్చితి నెలకొంది. అతను వచ్చే వరకు తాత్కాలిక సారథిగా ఇషాన్ కిషన్ వ్యవహరించబోతున్నాడు. దీంతో ఈసారి ఐపీఎల్‌లో అందరూ భారత కెప్టెన్లనే చూడబోతున్నాం.

**--ఇషాన్ వచ్చాడు..**

సన్‌రైజర్స్ తాత్కాలిక సారథిగా ఇషాన్‌ను నియమించడం ఒకింత ఆశ్చర్యానికి గురి చేసి ఉండొచ్చు. ఎందుకంటే ఓపెనర్ అభిషేక్ శర్మను గతంలోనే కెప్టెన్‌ను చేస్తారని వార్తలు వచ్చాయి. అతను జట్టులో కీలక ఆటగాడిగా ఎదిగాడు. అయినా ఇషాన్‌నే ఎంచుకుంది యాజమాన్యం. ఇందుకు ప్రధాన కారణం.. ఈ సీజన్ ముస్తాక్ అలీ టోర్నీలో అతడి ప్రదర్శనే. పెద్దగా అంచనాల్లేని ఝార్ఖండ్ జట్టు టైటిల్ గెలిచిందంటే అందుకు ప్రధాన కారణం ఇషానే. బ్యాటర్‌గా ముందుండి నడిపిస్తూ, స్ఫూర్తిమంతమైన సారథ్యంతో జట్టును ఆ టోర్నీలో విజేతగా నిలిపాడు. తర్వాత టీ20 ప్రపంచకప్‌లోనూ బ్యాటర్‌గా అదరగొట్టడంతో సన్‌రైజర్స్‌కు అతడిపై గురి కుదిరి సారథ్య బాధ్యతలు అప్పగించింది. 27 ఏళ్ల ఇషాన్.. ఐపీఎల్‌లో తొలిసారి కెప్టెన్‌గా వ్యవహరించబోతున్నాడు. కమిన్స్ కోలుకోకుంటే.. సీజన్ మొత్తం అతనే జట్టును నడిపించడం లాంఛనమే.

**--రియాన్ పరాగ్‌పై దృష్టి**

ఈసారి ఇషాన్‌ను మించి ఓ కొత్త కెప్టెన్ అందరి దృష్టినీ ఆకర్షిస్తున్నాడు. అతనే.. రియాన్ పరాగ్. చాలా ఏళ్లు ఈ జట్టును నడిపించిన సంజు శాంసన్ చెన్నై సూపర్‌కింగ్స్‌కు వెళ్లిపోవడంతో పరాగ్‌కు బాధ్యతలు అప్పగించింది యాజమాన్యం. నిజానికి పరాగ్‌కు కెప్టెన్‌గా ఇప్పటికే ఒక సీజన్ అనుభవముంది. నిరుడు సంజు శాంసన్ పూర్తి ఫిట్‌గా లేకపోవడంతో ఇంపాక్ట్ ప్లేయర్‌గానే ఎక్కువ మ్యాచ్‌లు ఆడాడు. దీంతో పరాగ్ తాత్కాలిక కెప్టెన్‌గా వ్యవహరించాడు. కానీ అతడి సారథ్యంలో 8 మ్యాచ్‌లు ఆడిన రాయల్స్ రెండే గెలిచింది. రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్, యశస్వి జైస్వాల్ లాంటి ప్రత్యామ్నాయాలు ఉన్నప్పటికీ.. వారిని కాదని పరాగ్‌నే రాయల్స్ కెప్టెన్‌గా ఎంచుకోవడం ఆశ్చర్యం కలిగించేదే. మరి ఫ్రాంచైజీ నమ్మకాన్ని అతను ఏమేర నిలబెడతాడో చూడాలి.

**--పాండ్య ఏం చేస్తాడో?**

నాలుగేళ్ల ముందు లీగ్‌లోకి అడుగు పెట్టిన తొలి సీజన్లోనే టైటిల్ సాధించి ఔరా అనిపించింది గుజరాత్ టైటాన్స్. అప్పుడు ఆ జట్టును నడిపించింది హార్దిక్ పాండ్య. తర్వాతి సీజన్లోనూ జట్టును ఫైనల్‌కు చేర్చాడు. ఆ జట్టుతోనే ఉంటే హార్దిక్ కెప్టెన్‌గా ఇంకా గొప్ప పేరు సంపాదించేవాడేమో. కానీ తన పాత ఫ్రాంచైజీ ముంబయి ఇండియన్స్ నుంచి పిలుపు వచ్చిందని అక్కడికి వచ్చేశాడు. రోహిత్ శర్మను తప్పించి సారథ్యం అప్పగిస్తే సంతోషంగా స్వీకరించాడు. కానీ అభిమానుల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొన్న హార్దిక్.. తన నిర్ణయానికి చాలా చింతించే పరిస్థితి తెచ్చుకున్నాడు. 2024 సీజన్‌లో ముంబయి ఎక్కడ మ్యాచ్ ఆడినా.. హార్దిక్‌కు వ్యతిరేకంగా నినాదాలు తప్పలేదు. ఆ జట్టు ప్రదర్శన కూడా అందుకు తగ్గట్లే సాగింది. అయితే గత ఏడాది పరిస్థితి మారింది. ముంబయి ఆట మారింది. హార్దిక్‌పైనా వ్యతిరేకత తగ్గింది. ఇప్పటిదాకా ఐపీఎల్‌లో అతను 60 మ్యాచ్‌ల్లో నాయకత్వం వహిస్తే.. 35 విజయాలు సాధించాడు. 25 మ్యాచ్‌లు ఓడాడు. ఈసారి ముంబయి మెరుగ్గా కనిపిస్తుండడంతో హార్దిక్ నాయకత్వంలో మంచి ఫలితాలు రాబట్టగలదనే అంచనాలున్నాయి.

**--తొలిసారే కప్ సాధించి..**

ప్రతిసారీ భారీ అంచనాలతో బరిలోకి దిగడం.. కప్పు లేకుండానే వెనుదిరగడం.. 17 సీజన్ల పాటు బెంగళూరు పరిస్థితి ఇదే. కానీ నిరుడు కెప్టెన్ అయిన తొలి సీజన్లోనే ఆ జట్టుకు ట్రోఫీ అందించి చరిత్ర సృష్టించాడు రజత్ పాటీదార్. బ్యాటర్‌గా జట్టును ముందుండి నడిపించిన రజత్.. కెప్టెన్‌గానూ తనదైన ముద్ర వేశాడు. తన సారథ్యంలో ఆర్సీబీ 13 మ్యాచ్‌లు ఆడి, మూడు మాత్రమే ఓడింది. 10 విజయాలతో కప్పును సొంతం చేసుకుంది. ఈసారి కూడా రజత్ మీద మంచి అంచనాలే ఉన్నాయి.

**--ధోని వైభవం కొనసాగించేలా...**

ధోని సారథ్యంలో వైభవం చూసిన చెన్నై సూపర్‌కింగ్స్‌ను రెండేళ్లుగా రుతురాజ్ గైక్వాడ్ నడిపిస్తున్నాడు. కానీ అతను ఎంఎస్ వారసత్వాన్ని నిలబెట్టలేకపోతున్నాడు. బ్యాటర్‌గా రాణిస్తున్నప్పటికీ.. సారథిగా ప్రభావం చూపలేకపోతున్నాడు. గత ఏడాది గాయం కారణంగా టోర్నీ నుంచి రుతురాజ్ అర్ధంతరంగా తప్పుకొంటే ధోనీనే మిగతా సీజన్‌కు కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఈసారి మళ్లీ జట్టు పగ్గాలు అందుకుంటున్నాడు రుతురాజ్. తాను నిష్క్రమించేలోపు సీఎస్కేను మంచి స్థితిలో నిలపాలన్నది ధోని ఆలోచన. బహుశా ఈ సీజన్లోనే మహి తప్పుకొంటే ఆశ్చర్యమేమీ లేదు. మరి అతను కోరుకున్నట్లుగా చెన్నై ఉత్తమ స్థితికి చేరుకుంటుందా? కెప్టెన్‌గా రుతురాజ్ బలమైన ముద్ర వేస్తాడా అన్నది చూడాలి. ఇప్పటిదాకా కెప్టెన్‌గా రుతురాజ్ 19 మ్యాచ్‌ల్లో సారథ్యం వహించాడు. అందులో చెన్నై 8 గెలిచి, 11 ఓడింది.

**--గొప్ప కెప్టెన్‌గా..**

కెప్టెన్‌గా ఢిల్లీ క్యాపిటల్స్ ప్రదర్శనను మెరుగుపరిచి, ఆపై కోల్‌కతాకు చాలా ఏళ్ల తర్వాత కప్పు అందించి కెప్టెన్‌గా తనేంటో చాటి చెప్పాడు శ్రేయస్ అయ్యర్. నిరుడు అతను పంజాబ్ కింగ్స్‌కు మారితే.. చాలా ఏళ్లుగా అట్టడుగున ఉంటున్న జట్టు కాస్తా ఏకంగా ఫైనల్‌కు చేరడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. శ్రేయస్ గొప్ప కెప్టెన్ అని మరోసారి రుజువైంది. ఈసారి పంజాబ్ కప్పు కలను నెరవేర్చాలని చూస్తున్నాడు శ్రేయస్. ఐపీఎల్‌లో 87 మ్యాచ్‌ల్లో శ్రేయస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తే అందులో 48 విజయాలున్నాయి. 35 మ్యాచ్‌ల్లో ఓటమి చవిచూశాడు.

**--శుభ్‌మన్ గిల్‌కు పరీక్ష..**

ప్రస్తుతం టీమ్ఇండియాకు టెస్టులు, వన్డేల్లో సారథ్యం వహిస్తున్న శుభ్‌మన్.. రెండేళ్లుగా గుజరాత్ జట్టును నడిపిస్తున్నాడు. భారత కెప్టెన్ కావడానికి ఇక్కడ చూపించిన నైపుణ్యాలే కారణం. తన సారథ్యంలో 2024లో జీటీ అంత బాగా ఏమీ ఆడలేదు కానీ.. నిరుడు మెరుగైన ప్రదర్శనతో ప్లేఆఫ్స్‌కు వెళ్లింది. కెప్టెన్‌గా 27 మ్యాచ్‌ల్లో అతను 14 విజయాలందుకున్నాడు. 13 ఓటములు తన ఖాతాలో ఉన్నాయి. బ్యాటర్‌గా సహచరులకు స్ఫూర్తినిచ్చేలా తన ఆట ఉంటుంది. ఈసారి కెప్టెన్‌గా ఇంకా బలమైన ముద్ర వేయాలని అతను చూస్తున్నాడు.

**--రహానే పెద్ద..**

ఐపీఎల్‌లో అత్యంత పెద్ద వయస్కుడైన కెప్టెన్ అజింక్య రహానేనే. 37 ఏళ్ల అతను శ్రేయస్ జట్టును వీడడంతో నిరుడు కేకేఆర్‌ను నడిపించాడు. కానీ జట్టు పేలవ ప్రదర్శన చేసింది. రహానె మెరుగ్గానే ఆడినా.. జట్టు సరిగా లేక వైఫల్యాలు తప్పలేదు. ఈసారి ఆ జట్టు బలం పెంచుకుంది. రహానే ఎప్పుడూ ఐపీఎల్‌లో నిలకడగానే ఆడుతుంటాడు. ఈసారి కూడా తనపై మంచి అంచనాలే ఉన్నాయి. గతంలో కొంత కాలం రాజస్థాన్‌ను నడిపించిన రహానెకు కెప్టెన్సీ రికార్డు (38 మ్యాచ్‌ల్లో 14 విజయాలు, 23 ఓటములు) ఏమంత బాగా లేదు. దాన్ని మెరుగుపరుచుకుంటాడేమో చూడాలి. రహానే లాగే ఐపీఎల్‌లో కెప్టెన్లుగా బలమైన ముద్ర వేయలేకపోయిన ఆటగాళ్లు రిషబ్ పంత్, అక్షర్ పటేల్. పంత్ 59 మ్యాచ్‌ల్లో 29 విజయాలందుకున్నాడు. 27 ఓటములు చవిచూశాడు. ఢిల్లీ సారథిగా అతడి రికార్డు బాగుండేది కానీ.. లఖ్‌నవూకు వచ్చాక దెబ్బ తిన్నాడు. పంత్ వచ్చేశాక డీసీ పగ్గాలు అందుకున్న అక్షర్ పటేల్ నిరుడు 13 మ్యాచ్‌ల్లో 5 విజయాలే అందించగలిగాడు. మరి ఈసారైనా పంత్, అక్షర్ కెప్టెన్లుగా రాణిస్తారేమో చూడాలి.

# ఢిల్లీ క్యాపిటల్స్ కల తీరేనా.. ఈసారైనా?

**ఐపీఎల్ ఆరంభం నుంచి ఉన్న జట్లలో పంజాబ్ కాకుండా టైటిల్ కొట్టలేకపోయిన జట్టు ఢిల్లీ క్యాపిటల్స్ మాత్రమే. ప్రతిభావంతులకు కొరతలేకపోయినా.. ట్రోఫీ ఆ జట్టుకు అందని ద్రాక్షలానే ఉండిపోయింది. కెప్టెన్లను, కోచ్‌లను, ఆటగాళ్లను మార్చినా.. ఆఖరికి జట్టు పేరు మార్చినా ఫలితం దక్కలేదు. జట్టులో మార్పులు చేర్పులు చేసుకుని బరిలోకి దిగుతున్న ఢిల్లీ క్యాపిటల్స్.. ఈసారైనా కల నెరవేర్చుకుంటుందా?**




ఇప్పటిదాకా ఐపీఎల్‌లో 18 సీజన్లు జరిగితే... ఢిల్లీ ఒకే ఒక్కసారి (2020) ఫైనల్ చేరగలిగింది. ప్రదర్శన ఎప్పుడూ అస్థిరమే. 18 సీజన్లలో ఆరుసార్లు మాత్రమే లీగ్ దశను దాటగలిగింది. 2019 నుంచి 2021 వరకు మూడేళ్లు ప్లేఆఫ్స్‌కు చేరి బలమైన జట్టుగా ఎదిగినా.. ఆ తర్వాత మళ్లీ గాడితప్పింది. గత నాలుగేళ్లూ ప్లేఆఫ్స్‌లో అడుగుపెట్టలేకపోయింది. అక్షర్ పటేల్ సారథ్యంలోని ఢిల్లీ, ఈసారి కూడా గట్టి పోటీదారుల జాబితాలో లేదు. 2025 ఐపీఎల్‌లో ఆరంభంలో వరుస విజయాలు సాధించి, ఫేవరెట్లలో ఒకటిగా మారింది. కానీ గ్రూప్ దశ ఆఖర్లో ఫామ్‌ను కోల్పోయింది. తొలి ఆరు మ్యాచ్‌ల్లో అయిదు నెగ్గిన ఢిల్లీ.. ఆ తర్వాత ఎనిమిది మ్యాచ్‌ల్లో రెండే గెలిచింది. పాయింట్ల పట్టికలో అయిదో స్థానంతో సరిపెట్టుకున్న ఆ జట్టు ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించలేకపోయింది. అయితే నిరుడు లయను కొనసాగించలేకపోయిన ఆ జట్టు ఈసారి మెరుగ్గా కనిపిస్తోంది. అనేకమంది అనుభవజ్ఞులు విఫలమైన నేపథ్యంలో జట్టులో కొన్ని మార్పులు చేసుకుంది. డుప్లెసిస్, జేక్ ఫ్రేజర్ లాంటి బ్యాటర్లను వదిలేసి.. వేలంలో మిల్లర్, బెన్ డకెట్, నిశాంక, ఎంగిడిలను సొంతం చేసుకుంది. రాజస్థాన్ రాయల్స్ నుంచి నితీశ్ రాణాను తీసుకుంది. అయితే ఈసారి కూడా ఢిల్లీ క్యాపిటల్స్ ప్రధాన జట్టు రాహుల్, అక్షర్ పటేల్, స్టబ్స్, కుల్‌దీప్ యాదవ్, స్టార్క్‌లతో నిర్మితమై ఉంది. మరి బలమైన దేశీ, విదేశీ లైనప్‌లు కలిగి ఉన్న ఢిల్లీ ఈసారైనా కప్పు కల నెరవేర్చుకుంటుందా అన్నది చూడాలి. ఏప్రిల్ 1న లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో మ్యాచ్‌తో ఢిల్లీ టైటిల్ వేట ఆరంభమవుతుంది. హేమంగ్ బదాని ఆ జట్టుకు చీఫ్ కోచ్‌గా వ్యవహరిస్తున్నాడు.

**బలాలు:......** టాప్ ఆర్డర్‌లో పదే పదే మార్పులు చేయడంతో నిరుడు ఢిల్లీ క్యాపిటల్స్ దెబ్బతింది. ఎనిమిది భిన్న ఓపెనింగ్ కాంబినేషన్లను ప్రయత్నించడం ఆ ఫ్రాంచైజీ ప్రణాళిక లోపాన్ని సూచిస్తుంది. డకెట్, నిశాంకల రూపంలో ఈసారి మంచి ఓపెనింగ్ జోడీ ఢిల్లీకి ఉంది. పృథ్వీ షా కూడా అందుబాటులో ఉన్నాడు. పరిస్థితులను, ప్రత్యర్థిని బట్టి ఓపెనింగ్ జోడీని బరిలోకి దించవచ్చు. మూడో స్థానంలో కేఎల్ రాహుల్ రూపంలో మేటి బ్యాటర్ ఉన్నాడు. నిరుడు ఢిల్లీకి వచ్చిన అతను నిలకడగా రాణించాడు. మిల్లర్, స్టబ్స్, అశుతోష్ శర్మలతో ఢిల్లీ మిడిల్ ఆర్డర్ కూడా బలంగా ఉంది. వీళ్లు బంతిని బాగా బాదగలరు. కానీ ఢిల్లీ ప్రధాన బలం మాత్రం బౌలింగే. స్టార్క్, కుల్‌దీప్, ఎంగిడి, నటరాజన్‌ల రూపంలో వికెట్లు తీయగల బౌలర్లు ఢిల్లీకి ఉన్నారు. వాళ్లకు తోడు కశ్మీర్ స్టార్ ఆకిబ్ నబి కూడా సత్తా చాటడానికి సిద్ధమవుతున్నాడు. అతణ్ని వేలంలో రూ.8.4 కోట్లకు ఢిల్లీ సొంతం చేసుకుందంటే తన సామర్థ్యంపై గట్టి నమ్మకమున్నట్లే. బంతితో, బ్యాటుతో సత్తా చాటగల అక్షర్ పటేల్ జట్టుకు పెద్ద బలం.

**బలహీనతలు:....** ఓపెనింగ్ ప్రత్యామ్నాయాలు పేపర్‌పై బలంగానే కనిపిస్తున్నా.. ఖరారైన తొలి ప్రాధాన్య ఓపెనింగ్ జంట లేదు. డకెట్, నిశాంక, పృథ్వీ షా అస్థిర ఫామ్‌తో టోర్నీలో అడుగుపెడుతున్నారు. పేస్ బౌలింగ్‌లో ఎక్కువగా విదేశీయులపైనే ఢిల్లీ ఆధారపడి ఉంది. ఒకవేళ స్టార్క్, ఎంగిడి అందుబాటులో లేకపోయినా లేదా ఫామ్ కోల్పోయినా.. 2025లోలా డీసీ ఇబ్బందుల్లో పడొచ్చు. దేశీ ఫాస్ట్‌బౌలర్లపై ఒత్తిడి పెరుగుతుంది. నిరుడు ముకేశ్ ఆఖరి ఓవర్లలో నిలకడగా రాణించలేకపోయాడు. కొత్త పేసర్ ఆకిబ్ నబి దేశవాళీ ఫామ్‌ను ఐపీఎల్‌లో పునరావృతం చేయలేకపోతే ఢిల్లీ సమతూకం దెబ్బతినొచ్చు. ఒత్తిడికి నిలవడం కూడా ఢిల్లీకి పెద్ద సవాలే.







ఆఖరి ఓవర్లలో పేలవ బౌలింగ్, బ్యాటింగ్‌లో కుప్పకూలడంతో గత సీజన్‌లో హోరాహోరీ సమరాల్లో ఆ జట్టు దెబ్బతింది. ఈసారి ఆ బలహీనతను ఎలా అధిగమిస్తుందో చూడాలి.

**దేశీయ ఆటగాళ్లు:** కేఎల్ రాహుల్, కరుణ్ నాయర్, సాహిల్ ప్రకాశ్, పృథ్వీ షా, అభిషేక్ పోరెల్, అక్షర్ పటేల్, సమీర్ రిజ్వీ, అశుతోష్ శర్మ, విప్రాజ్ నిగమ్, అజయ్ మండల్, త్రిపురణ విజయ్, మాధవ్, ఆకిబ్ నబి, నితీశ్ రాణా, నటరాజన్, ముకేశ్ కుమార్, కుల్‌దీప్ యాదవ్.

**విదేశీయులు:** డేవిడ్ మిల్లర్, బెన్ డకెట్, నిశాంక, స్టబ్స్, స్టార్క్, చమీర, ఎంగిడి, జేమీసన్; వీళ్లు కీలకం: అక్షర్ పటేల్, రాహుల్, స్టబ్స్, స్టార్క్, కుల్‌దీప్ యాదవ్;